

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

‘తూర్పు’ అభివృద్ధిపై దృష్టిపెట్టండి
సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్సీ సోము వినతి 3

31 నామినేటెడ్ పదవుల భర్తీ 4

## ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్ట్

- కేంద్ర క్యాబినెట్ నిర్ణయం 12

## మీ సహకారం మరువలేం

**సెమీ కండక్టర్ యూనిట్ కేటాయింపుపై కేంద్రానికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్రం అందిస్తోన్న సహకారం మరువలేనిదని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి సెమీ కండక్టర్ యూనిట్‌ను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఫోన్‌లో మాట్లాడిన సీఎం, సెమీ కండక్డర్ యూనిట్ కేటాయింపుపై ప్రధాని మోదీ, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు దక్షిణ కొరియా సంస్థ అపాక్ట్ కంపెనీ లిమిటెడ్ ముందుకు రావడం తెలిసిందే. రూ.468 కోట్ల పెట్టుబడితో మొబైల్స్, సెట్ టాప్ బాక్సులు, ఆటోమోటివ్ ఈసీయూ, గృహ వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాలకు సెమీ కండక్టర్లను అపాక్ట్ కంపెనీ ఉత్పత్తి చేయనుంది.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే..

**- ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌పై మంత్రి లోకేష్ హర్షం**

**- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు**



ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ యూనిట్ ఏపీకి వస్తోందన్నారు. రూ.4,600 కోట్ల బడ్జెట్ కేటాయింపులో భాగంగా రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (ASIP) దక్షిణ కొరియాకు చెందిన ఇూాూజుకో. లిమిటెడ్‌తో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్‌టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేష్ పేర్కొన్నారు.

# ‘స్త్రీశక్తి’పై బీ అలెర్ట్

- ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి
- రద్దీ నిర్వహణ, మర్యాద పూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం
- పథకం సన్నద్ధత సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం 2
- 15న పథకాన్ని ప్రారంభించనున్న సీఎం



- ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనానికి ఆదేశం

# రియల్ టైమ్‌లో రాజధాని



- బెస్ట్ లివబుల్ సిటీగా అమరావతి
- నిర్దేశిత గడువుకు ముందే పనులు పూర్తికావాలి 3
- ప్లాట్ల బదిలీలపై రైతులకు ఇబ్బంది రానివ్వొద్దు
- సీఆర్డీఏకు సీఎం చంద్రబాబు నిర్దుష్ట ఆదేశం
- పనుల పురోగతి, భూకేటాయింపులపై సమీక్ష
- నిర్మాణాలకు తెచ్చిన ఇసుకనూ ఎత్తుకెళ్లారు
- గత ప్రభుత్వ దుర్మార్గంపై కాంట్రాక్టర్ల ఫిర్యాదు

# విజన్‌తోనే ప్రగతి వెలుగు

- ❑ విద్యుత్‌లేని ఊరు నుంచి వచ్చి.. సంస్కరణలు తెచ్చాను
- ❑ సంకల్పం పెట్టుకుంటే.. సాధించలేనిది ఉండదు..
- ❑ నియోజకవర్గ బలాలు బేరీజువేసి అభివృద్ధికి తోడ్పడండి
- ❑ ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకోండి
- ❑ యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికీ...నాకూ బలమవ్వాలి 2
- ❑ స్వర్ణాంధ్ర విజన్-2047 యంగ్ ప్రొఫెషనల్స్‌కు సీఎం పిలుపు
- ❑ నియమితులకు ధృవీకరణ పత్రాలు అందించిన ప్రణాళిక శాఖ






# యువతే మన భవిష్యత్ నిర్మాతలు

- ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25లో చేరాలి
- మంత్రి మండిపల్లి స్ఫూర్తిదాయకమైన చొరవ తీసుకున్నారు
- ఎక్స్‌లో విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్

**పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: మంత్రి లోకేష్ 3**

## నామినేషన్లు 11.. వైసీపీ లక్కీనెంబర్ 11

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా వ్యంగ్యం
- పులివెందులలో ప్రజాస్వామ్య విజయం
- 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా ఓటేసిన జనం
- జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం
- ఓటమి భయంతోనే వైసీపీ తప్పుడు ఆరోపణలు



## ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ

- రూ.645 కోట్ల మేర ప్రయోజనం
- దేశంలోనే మొదటి రాష్ట్రంగా గుర్తింపు
- ప్రసూతి సెలవులు, విరమణ వయసు పెంపు

దౌర్జన్యాలు, దాడులు దాటుకుని..

## స్వేచ్ఛగా ఓటేసిన జనం

- జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో భారీ పోలింగ్
- పులివెందుల, ఒంటిమిట్టలో వైసీపీ అరాచకాలు
- బూత్‌ల్లోకి చొరబడి టీడీపీ ఏజెంట్లపై దాడి
- ఓటమి భయంతో సాకులు వెతుక్కుంటున్న జగన్

# 'స్త్రీశక్తి'పై బీ అలెర్ట్

- ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి
- రద్దీ నిర్వహణ, మర్యాద పూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం
- పథకం సన్నద్ధత సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం
- ఆగస్ట్ 15న పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనానికి ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర మహిళలకు ఆగస్ట్ 15నుంచి పభుత్వం కల్పిస్తోన్న ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేపట్టాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు.

### సమస్యలు వెంటనే పరిష్కరించేలా...

'ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురికాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్‌స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తికావాలి. అవసరమైనచోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్‌స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

### బ్రేక్ డౌన్‌లు తలెత్తకుండా..

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్‌డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# విజన్‌తోనే ప్రగతి వెలుగు



- విద్యుత్‌లేని ఊరు నుంచి వచ్చి.. సంస్కరణలు తెచ్చాను
- సంకల్పం పెట్టుకుంటే.. సాధించలేనిది ఉండదు..
- నియోజకవర్గ బలాలు బేరీజువేసి అభివృద్ధికి తోడ్పడండి
- ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకోండి
- యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికీ...నాకూ బలమవ్వాలి
- స్వర్ణాంధ్ర విజన్-2047 యంగ్ ప్రొఫెషనల్స్‌కు సీఎం పిలుపు
- నియమితులకు ధృవీకరణ పత్రాలు అందించిన ప్రణాళిక శాఖ

అమరావతి (చైతన్య రథం): విద్యుత్‌లేని ఊరునుంచి వచ్చాను. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నిత్య విద్యార్థిగా ఉంటూ.. అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించడం వల్లే ఇది సాధ్యమైందని యంగ్ ప్రొఫెషనల్స్‌ను చైతన్యపర్చారు. నియోజకవర్గాలవారీ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం.. ప్రతి నియోజకవర్గానికి పీజీ చేసిన ఒక యంగ్ ప్రొఫెషనల్‌ను నియమిచింది. స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాలవారీ విజన్ డాక్యుమెంట్లకు అనుగుణంగా పనిచేసేందుకు నియమితులైన ఈ యంగ్ ప్రొఫెషనల్స్‌కు ప్రణాళిక శాఖ వారంపాటు శిక్షణ ఇచ్చింది. మంగళవారం సచివాలంయలోని ఐదో బ్లాకులో శిక్షణ ముగించుకున్న యంగ్ ప్రొఫెషనల్స్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్స్‌కు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "నియోజకవర్గానికో యంగ్ ప్రొఫెషనల్ నియమించడం కొత్త విధానం. నేను తొలిసారి సీఎం కాగానే ప్రాధాన్యతాంశాలను గుర్తించి.. దానికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకున్నాను. యంగ్ ప్రొఫెషనల్స్ కూడా వారికి కేటాయించిన నియోజకవర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సహా మిగిలినవారితో సంప్రదింపులు జరిపి నియోజకవర్గాల అభివృద్ధికి కచ్చితంగా ప్లానింగ్ చేసుకోవాలి. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పనిచేస్తే... సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది మంచిదో చెప్పాలి. సరైన విధానాలు అవలంభించకపోతే ఎలాంటి పరిణామాలు వస్తాయో ప్రజలకు యంగ్ ప్రొఫెషనల్స్ వివరించాలి. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు వస్తాయనే అంశంపైనా ముందుగా అంచనాలు వేయగలగాలి. ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉంది. అయినా ముందుచూపుతో నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాం. రికార్డు సమయంలో హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేసి.. నీటిని విడుదల చేశాం. ఫలితంగా రాయలసీమ సహా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులకున్న సామర్థ్యంలో 80 శాతంమేర నీటిని నిల్వ చేసుకోగలిగాం. దీనివల్ల భూగర్భ జలాలు పెరిగాయి" అని సీఎం చంద్రబాబు వివరించారు.

### నియోజకవర్గ బలాలను గుర్తించండి

"ప్రతి నియోజకవర్గానికీ ఓ బలం ఉంటుంది. అభివృద్ధికి దోహదపడే సహజ వనరులు ఉంటాయి. అలాంటి వాటిని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించి.. అధ్యయనం చేయాలి. ఆ వనరుల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన చర్యలన్నీ మేం చేపడుతున్నాం. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం కోసం పెద్దఎత్తున ఖర్చు పెడుతున్నాం. పాత్ హోల్స్ నిమిత్తమే రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. జాతీయ రహదారులను పెద్దఎత్తున నిర్మిస్తున్నాం. ఏపీలో రోడ్లు అమెరికా స్థాయిలో ఉంటాయని నితిన్ గడ్కరీ కూడా చెప్పారు. విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. టెక్నాలజీని అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం. రాష్ట్ర సమగ్ర, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇలా జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను యంగ్ ప్రొఫెషనల్స్ నిరంతరం చూసుకుంటూ ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్సుకు ఇదో అద్భుతమైన అవకాశం. మంచి అనుభవం కూడా వస్తుంది. ఇన్నాళ్లు సీఎంగా పనిచేసిన నాకు ఎంత అనుభవం వచ్చిందో... మీకూ అంతే అనుభవం వస్తుంది. యంగ్ ప్రొఫెషనల్స్‌గా విధుల్లో చేరాక.. ఇబ్బందులూ ఎదురవుతాయి.. ప్రజాప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. సరైన సమాచారం మీ దగ్గర లేకుంటే.. మిమ్మల్ని పరిగణనలోకి తీసుకోరు. అందుకే ప్రతి అంశాన్నీ అధ్యయనం చేయండి. అప్డేట్ అవ్వండి. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు... అభివృద్ధి కోసం మీరు చేసే ఆలోచనలను అమలు చేయడానికి ఆకాశమే హద్దు అని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు చైతన్యపర్చరు.

### మనసు పెట్టి పని చేయండి... విజయం మీతోనే ఉంటుంది

"ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉండాలి. వినూత్నంగా ఆలోచనలు చేయాలి. ఏదోక ఉద్యోగం మాదిరిగా విధులు నిర్వహించవద్దు. మనసుపెట్టి పనిచేస్తే మీకూ ఉపయోగం... నియోజకవర్గానికి ఉపయోగం. 1995లో సంస్కరణలు వచ్చినప్పుడు నేర్చుకుని.. తెలుసుకుని.. అధ్యయనం చేసి.. మనకు అన్వయించు కున్నాం కాబట్టే అభివృద్ధి సాధించగలిగాం. ప్రపంచంలో తెలుగు వారికి ప్రత్యేకస్థానం ఉండేలా చేయగలిగాం. అప్పట్లో సంస్కరణల గురించి మాట్లాడితేనే.. పేదలకు వ్యతిరేకమనే భావన ఉండేది. కానీ సంపద సృష్టిస్తే సంక్షేమం చేసి పేదలకు పంచవచ్చని నమ్మి సంస్కరణలు అమలు చేశాం. విజన్ అంటే ఏమిటో ఇప్పుడు కొందరికి అర్థమవుతోంది. నేను విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారు. నేను రూపొందించిన విజన్ 2020 హైదరాబాద్ విషయంలో 100 శాతం నిజమైంది. సంపద సృష్టించడమే కాకుండా.. పేదలకు ఎంతవరకు లబ్ది చేకూర్చగలిగామనేది కూడా విజన్ డాక్యుమెంటులో భాగమే. ప్రభుత్వం అప్పచెప్పిన బాధ్యత కొత్తగా ఉందని.. ఒత్తిడిగా ఉందని యంగ్ ప్రొఫెషనల్స్ భావించకూడదు. కష్టంతో కాకుండా.. ఇష్టంతో పని చేయండి. నియోజకవర్గంలో 9మంది సభ్యులతో కలిసి యంగ్ ప్రొఫెషనల్స్ పని చేయాలి. అందర్నీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. క్షేత్రస్థాయికి వెళ్లిన యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికి.. నాకూ బలంగా ఉండాలి. మీ సత్తా ఏంటో నిరూపించాలి. సీఎం మంచి వాళ్లను తమ నియోజకవర్గానికి పంపించారని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోండి. నాకూ మంచి పేరు తీసుకురండి. ఇవాళే ఓ డెవలప్మెంట్ జరిగింది. ఏపీకి సెమీకండక్టర్ యూనిట్‌ను కేంద్రం కేటాయించింది. ఇది మంచి పరిణామం. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ ఎకో సిస్టం ఏర్పడడానికి కేంద్రం తీసుకున్న నిర్ణయం దొహదపడుంది" అని సీఎం చంద్రబాబు వివరించారు. శిక్షణ ముగించుకున్న 175 యంగ్ ప్రొఫెషనల్స్‌కు ప్రణాళిక శాఖ నియామక పత్రాలు అందచేసింది. కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, పీ-4 ఫౌండేషన్ వైఎస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రియల్ టైమ్‌లో రాజధాని

- బెస్ట్ లివబుల్ సిటీగా అమరావతి
- నిర్దేశిత గడువుకు ముందే పనుల పూర్తికావాలి
- ప్లాట్ల బదిలీలపై రైతులకు ఇబ్బంది రానివ్వొద్దు
- సీఆర్డీఏకు సీఎం చంద్రబాబు నిర్దుష్ట ఆదేశం
- పనుల పురోగతి, భూకేటాయింపులపై సమీక్ష
- నిర్మాణాలకు తెచ్చిన ఇసుకనూ ఎత్తుకెళ్లారు
- గత ప్రభుత్వ దుర్మార్గంపై కాంట్రాక్టర్ల ఫిర్యాదు



అమరావతి (చైతన్య రథం): రికార్డు టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువుకంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తిచేసి నగర నిర్మాణాన్ని ఆవిష్కరించాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై సీఎం సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి పి నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతోపాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు.

రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయ మూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్టులులాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని.. 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిని సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. సమయం ప్రకారం పనులు పూర్తికాకపోతే.. ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతోపాటు రియల్ టైమ్‌లో పనుల పురోగతిని పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్‌లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బందిలేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పుపట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**భూములిచ్చిన సంస్థలకు వేగంగా అనుమతులు**

రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇవ్వడంతోనే పని పూర్తైనట్టు కాదని.. వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతోపాటు నగరాభివృద్ధి జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్థంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం వాటిల్లకుండా చూడాలని స్పష్టం చేశారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

**ఎకానమీ, ఎంప్లాయిబిలిటీ, లివబులిటీ లక్ష్యం**

కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తికాదని.. ఆర్థిక కార్యకలాపాలు కూడా పెద్దఎత్తున రావాల్సి ఉందని సీఎం సూచించారు. నిర్మాణాలను పూర్తిచేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్థికంగా పరిపుష్టం అవుతుందన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగటంతోపాటు నివాస యోగ్యమైన నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీ, స్టార్టప్స్‌లాంటి ఎకో సిస్టం కూడా రాజధాని నగరంలో కల్పించాలని సూచించారు. దేశంలోని అత్యుత్తమ పది రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా మార్చేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్నారు. సీడ్ కేపిటల్, క్యాపిటల్ సిటీ, క్యాపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు సూచించారు.

## యువతే మన భవిష్యత్తుకు నిర్మాతలు

- ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25లో చేరాలి
- మంత్రి మండిపల్లి స్ఫూర్తిదాయకమైన చొరవ తీసుకున్నారు
- ఎక్స్‌లో విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): యువత మన భవిష్యత్తుకు రూపశిల్పులు అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం నాడు, ఆంధ్రప్రదేశ్‌లోని యువతీ, యువకులు.. రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి స్ఫూర్తిదాయకమైన చొరవతో ప్రారంభించిన ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25లో చేరాలని పిలుపు ఇచ్చారు. వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనకు యువశక్తిని మళ్లించి, వారికి సాధికారత కల్పించే విజన్‌తో ఈ డిజిటల్ మారథాన్‌ను రూపొందించార న్నారు. ఆంధ్రా యువ సంకల్ప్ 2కే25 ప్రధానంగా.. ఏఐ అండ్ డిజిటల్ ఇన్నోవేషన్, ఫిట్‌నెస్, జీవనశైలి, పోషకాహారం, క్రీడలు, సామాజిక బాధ్యత, కుటుంబ సంబంధాలపై దృష్టి పెడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్యాలను మెరుగు పరచి, వారిని బలోపేతం చేసేలా స్ఫూర్తిని నింపుదామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవటంతో ప్రజాస్వామ్యం గెలిచిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. 30 ఏళ్ల తరువాత ప్రజలంతా నిర్భయంగా బయటకు వచ్చి ఓటు వేశారన్నారు. పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు. వైసిపి మూర్ఖత్వానికి మరణం లేదని మరోసారి రుజువైంది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు నిర్వహించడం... అంతేకానీ భయపెట్టి ఏకగ్రీవం చేసుకోవడం కాదని వైసీపీ నేతలకు మంత్రి లోకేష్ చురకలు వేశారు.

## తూర్పు అభివృద్ధిపై దృష్టిపెట్టండి

- సీఎం చంద్రబాబు ఎమ్మెల్సీ సోము వినతి



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్సీ సోము వీర్రాజు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబుకు నివేదిస్తూ.. అభివృద్ధిపై చర్చించారు.

జిల్లాలో నీటి పారుదల సదుపాయాల మెరుగుదల, జాతీయ రహదారుల విస్తరణ, పర్యాటకరంగ అభివృద్ధి, గృహ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల అభివృద్ధి, గండి పోచమ్మ తల్లి ఆలయాభివృద్ధి వంటి అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్టు ఈ సందర్భంగా సోము వీర్రాజు మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా సీఎంకు గండి పోచమ్మ తల్లి చిత్ర పటాన్ని సోము వీర్రాజు అందచేశారు.





సచివాలయం 5వ బ్లాక్‌లో యంగ్ ప్రొఫెషనల్స్‌తో సీఎం చంద్రబాబు సమావేశం.

# నామినేషన్లు 11.. వైసీపీ లక్కీ నెంబర్ 11

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా వ్యంగ్యం
- పులివెందులలో ప్రజాస్వామ్య విజయం
- 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా ఓటేసిన జనం
- జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం
- ఓటమి భయంతోనే వైసీపీ తప్పుడు ఆరోపణలు
- జగన్ హయాంలోనే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ నియామకం
- ఆ విషయం మరిచి కూటమి ప్రభుత్వంపై పిచ్చి ప్రేలాపనలు

అమరావతి (చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు చారిత్రాత్మక మలుపు తీసుకున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన పరిణామంగా నిలిచిందన్నారు.

గతంలో నామినేషన్ వేయాలన్నా ప్రాణభయం ఉండగా, ఈసారి ప్రజలు స్వేచ్ఛగా పోటీ చేసే పరిస్థితి కల్పించామన్నారు. పులివెందుల 11, ఒంటిమిట్టలో 11 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నంబర్ వైసీపీ 'లక్కీ నంబర్' అంటూ వ్యంగ్య బాణాలు సంధించారు. వాస్తవానికి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి ముందుకు రావడమే నిజమైన విజయమన్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లెవరూ భయభ్రాంతులకు గురికాలేదన్నారు. బెదిరింపులు లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఎన్నికల కమిషనర్ టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారని వైసీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ.. వైసీపీ ప్రభుత్వంలో నియమించినవారేననేది ప్రజలు గమనించాలన్నారు. ఓటమి భయంతోనే వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని, ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇది ఆరంభం మాత్రమేనని, ఈ జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొంది చరిత్ర సృష్టించబోతుందని పల్లా ధీమా వ్యక్తం చేశారు.



## నాయీ బ్రాహ్మణులకు అండగా ప్రభుత్వం

- చంద్రబాబు ఇచ్చిన మాట నెరవేర్చారు

- సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ పెంపు
- అభినందన సభలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



బనగానపల్లె (చైతన్యరథం): నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా సెలూన్ షాపులకు సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్లకు పెంచిన క్రమంలో బనగానపల్లె నాయీ బ్రాహ్మణ సోదరులు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా తమ అభినందనలు తెలిపేందుకు మంగళవారం సభ ఏర్పాటు చేశారు. రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనకు ఘనస్వాగతం పలికిన నాయీ బ్రాహ్మణులు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సెలూన్ షాపులకు విద్యుత్ మీటర్లు లేవని చెప్పగా ఒకటి, రెండురోజుల్లో విద్యుత్ మీటర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా నిలిచి వారి భవితకు చేయూత అందిస్తున్న చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సభలో మంత్రి మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కట్టుబడి ఉందన్నారు. వారి కష్టాలు తెలిసే 200 యూనిట్లకు ఉచిత విద్యుత్‌ను పెంచిన ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపా రు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే దేవాలయాల్లో కేశఖండన చేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.25 వేలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌కు ప్రభుత్వంపై అదనంగా రూ.100 కోట్ల అదనపు భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడు తూ అమలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన 40 వేలకు పైగా సెలూన్ షాపులకు నెలకు 200 యూని ట్ల మేర ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మరింత దృష్టిపెడతామని చెప్పారు. ఇప్పటికే బనగానపల్లెలో దాదాపు రూ. 26 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాం.. మరో రూ.20 కోట్ల నిధులను తీసుకొచ్చి పనులను చేస్తున్నామని తెలిపారు.

### అభివృద్ధి పనుల పరిశీలన

బనగానపల్లె కాజీవాడ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రహదారుల అభివృద్ధి పురోగతి పనులను మంత్రి పరిశీలించారు. స్థానికంగా రూ.1.27 కోట్లతో చేపట్టిన ఈ అభి వృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పనులను ఒక నెల వ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## శరవేగంగా డయాఫ్రం వాల్ నిర్మాణం

- ముఖ్యమంత్రి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారమే పోలవరం పనులు
- 500 మీటర్లు పూర్తైన గ్యాప్-2 డయాఫ్రం వాల్
- 2025 డిసెంబర్‌కి పూర్తిచేసేలా మూడు ట్రెంచ్ కట్టర్లు, గ్రాబర్లతో పనులు
- 2027 డిసెంబర్‌కి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యం ప్రకారమే పోలవరం ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తే, పనులను గాడిలో పెట్టి, ఏ పని ఎప్పటికి పూర్తవ్వాల్లో స్పష్టంగా చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక షెడ్యూల్ విడుదల చేశారని, దాని ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్-2 డయాఫ్రంవాల్ ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500 మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు.

మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్-2 డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డీ వాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతానికి పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పి దాన్ని చక్కదిద్దామన్నారు. సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు.

## 31 నామినేటెడ్ పదవుల భర్తీ

**ఓసీ - 6, బీసీ - 17, ఎస్సీ - 4, ఎస్టీ - 1, మైనార్టీ - 2**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో పలు నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. అందుకు సంబంధించిన ఆదేశాలను ప్రభుత్వం మంగళవారం జారీ చేసింది. అందులో భాగంగా 31 నామినేటెడ్ పదవులకు నేతల పేర్లను ఖరారు చేసింది. ఆ జాబితాలో ఓసీ: 6, బీసీలు: 18, ఎస్సీలు: 5, ఎస్టీ: 1, మైనార్టీలు: 2 ఉన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా మార్కెట్ కమిటీలు సహా పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసిన విషయం తెలిసిందే.

**తాజా నామినేటెడ్ పదవుల జాబితా**

1. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ – ఆకేపోగు ప్రభాకర్ (కోడుమూరు –ఎస్సీ): టిడిపి
2. రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు – బాలకోటయ్య (నందిగామ –ఎస్సీ): బహుజన జేఏసీ
3. కమ్మ కార్పొరేషన్ – బ్రహ్మం చౌదరి (గురజాల): టిడిపి
4. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ – బుచ్చి రామ్‌ప్రసాద్ (గుంటూరు వెస్ట్): టిడిపి
5. ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – సీఎస్ త్యాగరాజన్ (చిత్తూరు): టిడిపి
6. బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – డి. విక్రమ్ సింగ్ (కర్నూలు) టిడిపి
7. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్‌డీపీటీ) – దాసరి శ్రీనివాసులు (తిరుపతి): బిజెపి
8. వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ – గుంటసల వెంకట లక్ష్మి (దెందులూరు): జెఎస్పి
9. ఆరెకటిక / కటిక / ఆరే– సూర్యవంశీ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం –హరికృష్ణరావు హనుమంతకరి (తాడిపత్రి): టిడిపి
10. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ కమ్మరి పార్వతి (పాణ్యం): టిడిపి
11. రాష్ట్ర కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – లక్ష్మీనారాయణ (మడకశిర –ఎస్సీ): టిడిపి
12. నగరాలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – మరుపిల్ల తిరుమలేశ్వరరావు (విజయవాడ వెస్ట్): టిడిపి
13. రాష్ట్ర పాల – ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – నాగేశ్వర నాయుడు కందూరి ( రాయచోటి): టిడిపి
14. రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ – నాగుల్ మీరా కాసునూరి (విజయవాడ వెస్ట్): టిడిపి
15. రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – నరసింహులు దామోదర (నరసన్నపేట): టిడిపి
16. వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ –నారాయణ స్వామి (రాప్తాడు): టిడిపి
17. కనీస వేతన సలహా బోర్డు –పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): టిడిపి
18. మాంసం అభివృద్ధి కార్పొరేషన్ –ప్రకాశ్ నాయుడు (సింగనమల): టిడిపి
19. తెలుగు మరియు సంస్కృత అకాడమీ – ఆర్. డి. విల్సన్ ( నెల్లూరు సిటీ): బిజెపి
20. సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ –ఆర్. వెంకటరమణప్ప (పెనుకొండ): టిడిపి
21. నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – రామనారాయణ రావు ఎరుబోతు (విజయవాడ సెంట్రల్): టిడిపి
22. రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – రమేష్ మొదలవలస (ఆమదాలవలస): టిడిపి
23. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ – రవి మందలపు (రాజమండ్రి సిటీ): టిడిపి
24. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ – రెడ్డి అనంత కుమారి (కొత్తపేట): టిడిపి
25. బెస్త సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – శ్రీధర్ బొమ్మన (సుళ్లూరుపేట– ఎస్సీ): టిడిపి
26. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( ఓయూడీఏ) – షేక్ రియాజ్ (ఒంగోలు): జెఎస్పి
27. జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ – వంపూరు గంగులయ్య (పాడేరు– ఎస్టీ): జెఎస్పి
28. రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం –స్వప్న (అనంతపూర్ అర్బన్): టిడిపి
29. కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ – త్రిమూర్తులు గంట (భీమవరం): టిడిపి
30. రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – వి. చంద్రశేఖర్ (పీలేరు): టిడిపి
31. రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – వెంకట రత్నాజీ పొత్నూరు (శృంగవరపుకోట) టిడిపి

## దౌర్జన్యాలు, దాడులు దాటుకుని..

# స్వేచ్ఛగా ఓటేసిన జనం

- ముగిసిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్
- పులివెందుల, ఒంటిమిట్టలో వైసీపీ అరాచకాలు
- బూత్‌ల్లోకి చొరబడి టీడీపీ ఏజెంట్లపై దాడి
- ఓటమి భయంతో సాకులు వెతుక్కుంటున్న జగన్

కడప (చైతన్యరథం): ఉమ్మడి వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ మంగళవారం ముగిసింది. కొన్ని చోట్ల చెదురుమదురు సంఘటనలు మినహా మిగిలిన చోట్ల ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. వైసీపీ నేతల దౌర్జన్యాలు, బెదిరింపులను ఎదిరించి మరీ జనం భారీగా తరలివచ్చి ఓటేశారు. మూడు దశాబ్దాల తరువాత స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటున్నామన్న ఆనందం ఓటర్ల ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు ఏ మాత్రం భయపడకుండా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. అల్లర్లు రేకెత్తించేందుకు వైసీపీ నేతలు, మూకలు చేసిన యత్నాలను పోలీసులు ఎక్కడికక్కడ సమర్థంగా అడ్డుకున్నారు. సాయంత్రం ఐదు గంటలకు పులివెందులలో 77.33 శాతం పోలింగ్ నమోదవగా.. ఒంటిమిట్టలో 76.44 శాతం పోలింగ్ నమోదయ్యింది. సాయంత్రం 5.00 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారు.

ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు.. టీడీపీ, వైసీపీ మధ్యే నెలకొంది. పులివెందులలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి, వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి.. అలాగే ఒంటిమిట్టలో టీడీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి బరిలో నిలిచారు. ఇక ఈ ఉప ఎన్నికల పోలింగ్ కోసం పులివెందుల్లో 15, ఒంటిమిట్టలో 30 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల ఫలితాలు 14వ తేదీ గురువారం వెలువడనున్నాయి. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కడపకు తరలించారు.

**సాకులు వెతుక్కుంటూ..**

పోలింగ్‌పై వైసీపీ పడుతున్న కంగారు, రిగ్గింగ్ ఆరోపణలు, ఎన్నికను రద్దు చేయాలని న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని చేసిన ప్రకటనలతో.. ఆ పార్టీ నేతలకు ఫలితంపై స్పష్టత వచ్చేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి కేంద్ర బలగాల రక్షణతో మరోసారి నిర్వహించాలని జగన్ రెడ్డి డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతే పరువు పోతుందని పది రోజులుగా బెంగళూరు నుంచి రచించిన వ్యూహాలు ఫలించలేదని తెలిసిన తర్వాత కంగారుగా ఆయన సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. అంతా రిగ్గింగ్ జరిగిందని, బయట నుంచి వచ్చిన వారు ఊళ్ల మీద పడి స్లిప్పులు లాక్కుని వారే ఓట్లేసుకున్నారని జగన్ రెడ్డి ఆర్తనాదాలు చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన డీఐజీ కోయ ప్రవీణ్‌కు.. మాజీ ఎంపీ కంభంపాటి రామమోహన్ రావుతో బంధుత్వం కలిపేశారు. జగన్ రెడ్డి స్పందన చూసి వైసీపీ శ్రేణులు షాక్‌కు గురవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతామని సర్వేలు చెబితే.. గెలుస్తామని నమ్మించి, అందర్నీ బెట్టింగులు కాసేలా చేసి నిండా ముంచేశారు. ఇప్పుడు సొంత గడ్డ.. కంచుకోట అయిన పులివెందులలో ప్రజలు తనకు ఓట్లేయలేదని.. ఓడిపోతామని ఇంత నమ్మకంగా చెప్పడం వారిని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని అనడం అంటే.. జగన్ రెడ్డి ఓటమి ఒప్పుకోవడమే. నిజానికి ఆయన పోలింగ్ జరగక ముందే ఈ ఆరోపణలు చేశారు. అప్పుడే వైసీపీ కార్యకర్తలకు విషయం అర్థమయింది.

**జనం ఓట్లేస్తుంటే భయమెందుకు..**

పులివెందులలో ఇంత కాలం జరిగిన రాజకీయానికి ఇప్పుడు జరుగుతున్నదానికి పొంతన లేదు. అక్కడ ప్రజలు తమ వెంటే ఉన్నారని వైసీపీ నేతలు చెప్పుకుంటారు. అలాంటప్పుడు ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుంటే ఎందుకు భయపడ్డారన్నది అర్థం కాని విషయం. ఓటర్లను ఎలా నియంత్రించాలో.. ఎలా బెదిరించాలో ముందుగానే ప్లాన్ చేసుకున్నారు. పోలీసులు ఈ వ్యూహాలన్నింటినీ కనిపెట్టి .. గట్టి బందోబస్తు ఏర్పాటు చేయటంతో రిగ్గింగ్ ఆటలు సాగలేదు.

దీంతో పులివెందులలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలను చూడలేదని వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. పోలింగ్ ప్రారంభం కాక ముందే ఏదో జరిగిపోయిందంటూ ఈసీ ఆఫీసు ఎదుట ధర్నాలు చేయడానికి వెళ్లారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరితే తట్టుకోలేకపోయారు. కొన్ని చోట్ల పోలింగ్‌కు అంతరాయం కల్పించేందుకు ప్రయత్నించారు. పులివెందులపై పోలీసులు ఫుల్ ఫోకస్ పెట్టడంతో ఒంటిమిట్టలో ఘర్షణలు సృష్టించి డైవర్ట్ చేయాలనుకున్నారు. ఒంటిమిట్ట జెడ్పీటీసీ పరిధిలోని మంటపంపల్లిలో వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగి టీడీపీ కార్యకర్తలపై దాడి చేశారు.





పోలింగ్ బూత్‌లోకి చొరబడి టీడీపీ ఏజెంట్లను బలవంతంగా బయటకు లాక్కొచ్చారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, వైసీపీ మాజీ మంత్రి అంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు ఓవరాక్షన్ చేశారు. రిగ్గింగ్ చేస్తున్న వైసీపీ కార్యకర్తలను అడ్డుకోవటంతో ఎన్నికల అధికారిపై దుర్భాషలకు దిగారు. పోలింగ్ బూత్‌లోకి చొచ్చుకెళ్లి రిగ్గింగ్‌కు పాల్పడటంతో అంజాద్ బాషా సహా మొత్తం 20 మంది వైసీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.

**రెచ్చిపోయిన వైసీపీ నేతలు**

శాసనసభ ఎన్నికలను ఈవీఎంలతో నిర్వహించడం వల్లనే తాము ఓడిపోయాము తప్ప ప్రజలు తమని ఓడించలేదని జగన్ తన ఓటమికి చక్కటి ముసుగు వేశారు. పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయి కనుక జగన్, వైసీపీ నేతలు ఇంట్లో హాయిగా పడుకున్నా వైసీపీ గెలిచి ఉండాలి. కానీ అవినాష్ రెడ్డి, రవీంద్రనాద్ రెడ్డి తదితరులు, వారి అనుచరులు పోలింగ్ రోజు రెచ్చిపోయారు. ఇద్దరినీ గృహ నిర్బంధం చేసినా తప్పించుకొని అవినాష్ రెడ్డి వైసీపీ కార్యాలయంలో, రవీంద్రనాద్ రెడ్డి ఏకంగా పోలింగ్ కేంద్రంలోకి వచ్చేసి హడావుడి చేశారు. ఇదంతా ఓటమి భయంతోనే అనేది స్పష్టమవుతోంది. తమ అడ్డా అయిన పులివెందులలో టీడీపీ గెలిస్తే అది జగన్ ఓటమిగానే పరిగణిస్తారు. అందుకే వైసీపీ నేతలు ఇంతగా రెచ్చిపోయారు. ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకుంటే తాము గెలిచేది లేదని అర్థమయిన వైసీపీ నేతలు మొదటి నుంచి ఓటమికి కారణాలు వెదుక్కుంటూనే ఉన్నారు. ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్‌ను చెడగొట్టేందుకు ప్రయత్నించారు. అవన్నీ వైఎస్ జగన్‌కు పట్టున్న గ్రామాలు.. వైఎస్ కుటుంబంపై అభిమానం చూపే గ్రామాలే అయితే.. వైసీపీ ఇంత టెన్షన్ పడాల్సిన అవసరం ఉండదు. కానీ భయంతో వారిని ఇంత కాలం అణిచివేశారు. ఇప్పుడు వారు స్వేచ్ఛగా ఓటు వేసుకుంటుంటే వైసీపీ నేతలకు భవిష్యత్ ముఖచిత్రం స్పష్టంగా కనబడుతూ ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారు.

**అవినాష్ రెడ్డి డ్రామా**

మరోవైపు అన్ని పార్టీలకు చెందిన ప్రధాన నేతల్ని ముఖ్యంగా పులివెందుల జెడ్పీటీసీ పరిధిలో ఓటు హక్కు లేని నేతల్ని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇటు టీడీపీ, అటు వైసీపీ ఇరు పార్టీల నేతలను పోలీసులు ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని కూడా అలాగే చేశారు. అయితే ఒక్క అవినాష్ రెడ్డి మాత్రమే డ్రామా క్రియేట్ చేయగా మిగతా అందరూ పోలీసుల నిబంధనలు పాటించారు. మంగళవారం తెల్లవారుజామునే అలెర్టయిన పులివెందుల పోలీసులు డీఎస్పీ ఆధ్వర్యంలో ఎంపీ అవినాష్ ఇంటికి చేరుకుని ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంలో ఎంపీ అవినాష్ రెడ్డి, పోలీసుల మధ్య వాగ్వాదం, పెనుగులాట కూడా చోటుచేసుకుంది. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డిని బలవంతంగా పోలీసులు జీపులో ఎక్కించారు. ఆయన తప్పించుకుని పోలీసుల కళ్లు గప్పి పులివెందుల వైసీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అవినాష్ రెడ్డి వ్యవహార శైలిని డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ అశోక్ కుమార్ తీవ్రంగా పరిగణించారు. సాయంత్రం 5 గంటల వరకు ఆయనను అక్కడ నుంచి బయటకు రానీయకుండా బందోబస్తు చేశారు. వేంపల్లిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సతీష్ రెడ్డిని, పులివెందులలో టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఇదే సమయంలో మరికొందరిని బైండోవర్ చేశారు. అయినా వైసీపీ నేతలు మాత్రం తమని మాత్రమే హౌస్ అరెస్టు చేసినట్లుగా పెడబొబ్బలు పెట్టారు.

పులివెందులలో టీడీపీ టెలిస్తే జగన్ రెడ్డి కంచుకోట కుప్పకూలిపోయినట్లు అవుతుంది. అంతకంటే ముఖ్యంగా జగన్ రెడ్డి పరువు పోతుంది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, రిగ్గింగ్ చేశారని ఎన్ని ఆరోపణలు చేసినా నమ్మే పరిస్థితుల్లో జనం లేరు. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబం ఏకగ్రీవం చేసుకుంటున్న జెడ్పీటీసీ స్థానం అది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలు ఎవర్నీ పోటీ చేయనివ్వరు. వైఎస్ కుటుంబం ఎవర్ని కావాలనుకుంటే వారిని ఏకపక్షంగా .. ఏకగ్రీవం చేసుకుంటూ వస్తోంది. అక్కడి గ్రామస్తులు ఓట్లేయకుండా.. పూర్తిగా రిగ్గింగ్ చేసి గెలవడం అనేది సాధ్యం కాదు. రిగ్గింగ్ చేస్తే గీస్తే వైసీపీ వాళ్లే చేయాలి. వారికి ఆ గ్రామాల్లో ఉన్న పట్టు అలాంటిది. కానీ వైసీపీ నేతలు మాత్రం టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. పోలింగ్‌పై వైసీపీ స్పందనను బట్టి చూస్తే వారు ఓటమికి మానసికంగా సిద్ధమైపోయారని సులువుగా అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా వైసీపీ పరువు బ్యాలెట్ బాక్సుల్లో ఉంది. గురువారం ఫలితం తేలిపోతుంది.

**పోలీసులపై రాచమల్లు దుర్భాషలు**

ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా వైసీపీ అధినేత జగన్ పోలీసులను తరచుగా హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. తాజాగా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తమను పోలీసులు ఇబ్బందులకు గురి చేశారని, ఎంపీ అయిన అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని రోడ్ల వెంబడి తిప్పారని పేర్కొంటూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే,వైసీపీ సీనియర్ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోలీసులను ఉద్దేశించి రాచమల్లు మాట్లాడుతూ.. "మేం అధికారంలోకి వస్తాం. వచ్చిన తర్వాత మీ ఉద్యోగాలు ఉండవు. ఊడ పెరుకుతాం" అని బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. అధికార పార్టీకి పోలీసులు గుమస్తాలుగా పనిచేస్తున్నారన్నారు. ఇప్పుడు తప్పులు చేస్తున్న పోలీసుల పేర్లను తాము నమోదు చేసుకుంటున్నామని, నాలుగేళ్లలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వారి అంతు చూస్తామని వ్యాఖ్యానించారు. పులివెందుల ఏమైనా టీడీపీ అడ్డానా? వారికి ఎందుకు సహకరించారు? ఎందుకు చెంచాగిరీ చేశారు? అని ప్రశ్నించారు. ఇలాంటివారిని వదిలిపెట్టేది లేదన్నారు.

**గెలిచేది మేమే: మంత్రి మండిపల్లి**

వైసీపీ ఏజెంట్లు కావాలనే వృద్ధులు, మహిళలను ఓటేయకుండా వేధించారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో గెలిచేది తామే అన్నారు. అవినాష్ రెడ్డి కావాలనే గొడవలు సృష్టించాలని చూశారు.. అందుకే అరెస్టు చేశారని స్పష్టం చేశారు. రాంప్రసాద్ రెడ్డి

**ఓటమి భయంతోనే: ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి**

పులివెందులలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అన్నారు. వైసీపీ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అక్రమాలు జరిగినట్టు ఒక్క ఓటరు కూడా ఫిర్యాదు చేయలేదన్నారు. పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.

**టీడీపీ గెలుపు ఖాయం: బీటెక్ రవి**

పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని టీడీపీ నేత బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. 35 ఏళ్ల తర్వాత ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగింది.. పులివెందులలో టీడీపీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వసతిగృహాలకు రూ.300 కోట్లు విడుదల

- నిర్వహణ, నూతన నిర్మాణాలకు మంజూరు
- సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో వినూత్న మార్పులు
- పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు బ్లాంకెట్, కార్పెట్
- మెనూలో నాణ్యమైన బియ్యం అందజేత
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి




విజయవాడ (చైతన్యరథం): సాంఘిక శాఖలో వినూత్న మార్పు లు తీసుకువస్తున్నామని, వసతిగృహాల్లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లిదండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటు న్నామని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి మాట్లాడుతూ వసతిగృహాల మరమ్మతులకు రూ.143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ.100 కోట్లు, స్వచ్ఛాంధ్ర కార్పొ రేషన్ నుంచి దాదాపు రూ.50 కోట్లు విడుదల చేయడం జరిగింద న్నారు. మొత్తంగా దాదాపు రూ.300 కోట్లు హాస్టళ్లకు కేటాయిం చామని తెలిపారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నా మని చెప్పారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతిగృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నుంచి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తు న్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వసతిగృహ విద్యా ర్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్‌ల ఏర్పాటులో భాగంగా మొదటగా విజయవాడ, తర్వాత విశాఖపట్నం, తిరుపతిలలో కూడా వర్క్ షాపులు త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వర్క్ షాపులో వార్డెన్లు తెలిపిన సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం.ఎం.నాయక్, డైరెక్టర్ లావణ్య వేణి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్‌టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నా డు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన హాస్టల్ వార్డెన్లు, అధికా రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ పాత్రపై పోటీలు

- టెన్త్ విద్యార్థులకు వ్యాస, వక్తృత్వ పోటీలు
- నేటి నుంచి రెండురోజులు నిర్వహణ
- న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్



అమరావతి (చైతన్యరథం): భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో బుధవారం నుంచి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించనున్నట్లు న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15ను పురస్కరించుకుని 79వ స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను బుధ, గురువారాల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయ డం జరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారు లుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృ ద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతు న్న విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీ యుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాల ను అందించాయన్నారు. పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి న విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాలకు సొంత భవనాలు

- రూ.30 కోట్ల వ్యయంతో నిర్మాణం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం



అమరావతి(చైతన్యరథం): అద్దె భవనాల్లో సేవలందిస్తున్న 30 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు(యూపీహెచ్‌సీలు) సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో నూతన భవనానికి రూ.కోటి చొప్పున మొత్తం రూ.30 కోట్ల వ్యయంతో ఈ నిర్మాణ పనులు చేపట్టడానికి వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 560 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సేవలందిస్తు న్నాయి. వీటి వసతికి సంబంధించి మంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించి ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 560 కేంద్రాల్లో 175 మున్సి పల్ భవనాల్లో కొనసాగుతున్నాయి. మరో 293 సొంత భవనాల్లో పనిచేస్తున్నాయి. నిర్మాణంలో ఉన్న మరో 62 భవనాలు ఈ ఏడాది చివరికి పూర్తవుతాయి. మిగిలిన 30 కేంద్రాలకు సొంత భవనాల ను ఏర్పాటు చేసేందుకు రూ.30 కోట్లతో మంత్రి ఆమోదం తెలిపారు. ఈ పనులు పూర్తయితే మొత్తం 560 పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ భవనాల నుంచే సేవలం దిస్తాయి.

**విశాఖపట్నంలో నాలుగు కొత్త భవనాలు**

మంత్రి ఆమోదంతో రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాల్లో 30 యూపీహెచ్‌సీలకు నూతన భవనాలు నిర్మిస్తారు. ఇందులో విశాఖపట్నం నగరంలో నాలుగు నూతన భవనాల నిర్మాణం జరుగుతుంది. ఏలూరు జిల్లాలో మూడు(ఏలూరు, జంగారెడ్డి గూడెం, చింతపల్లి), అనంతపురం జిల్లాలో రెండు (అనంతపు రం, గుత్తి), కడప జిల్లాలో రెండు (కడప, బద్వేల్) చోట్ల కొత్త భవనాలను నిర్మించనున్నారు. వీటితో పాటు బొబ్బిలి, తణుకు, విజయవాడ, గొల్లప్రోలు(కాకినాడ జిల్లా) విజయవాడ,కానూరు, గుంటూరు, చిలకలూరిపేట, పొదిలి, కుప్పంలలో కూడా సొం త భవనాలు ఏర్పడనున్నాయి.

# తప్పుడు రిజిస్ట్రేషన్‌తో భూ ఆక్రమణ

**ఫోర్జరీ, నకిలీ పత్రాలతో పాసుపుస్తకాలు - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన ఉండవల్లి శ్రీదేవి, మర్రెడ్డి**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మాదిగ కార్పొ రేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు మండలం బండివారి పల్లె గ్రామానికి చెందిన రమణయ్య సమస్యను వివరిస్తూ తన భూమిని తప్పుడు రిజిస్ట్రేషన్‌తో మరొకరి పేరుపైకి మార్చు కున్నారని ఫిర్యాదు చేశారు. తన భూమిని తన బావ వైఎస్ఆర్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలం బలిజపల్లె గ్రామంలో పల్లపు గంగిరెడ్డి అమ్మించి అందులో నుంచి రూ.9,40,000 అప్పుగా తీసుకున్నా రని వివరించారు. వల్లపు గంగిరెడ్డి (శ్రీదేవి భర్త), అతని కుమారు డు గణేష్‌తో పాటు మరికొందరు కుట్రపూర్వకంగా తన భూమి 0.50 సెంట్లను తప్పుడు రిజిస్ట్రేషన్ ద్వారా వారి పేర్లకు మార్చుకు న్నారు. సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలతో పట్టాదారు పాస్ బుక్ తెచ్చుకున్నారని తెలిపారు. మైదుకూరు స్టేషన్‌లోని కొంత మంది సిబ్బంది, స్థానిక రాజకీయ నాయకులు నిందితులకు సహ కరించారని వివరించారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**రీ సర్వేలో ఆన్‌లైన్ నుంచి తొలగించారు**

తమ గ్రామంలో సర్వే నెంబర్ 59-2లో 2.08 సెంట్ల పొలా న్ని గత 25 ఏళ్లుగా సాగు చేస్తున్నామని కృష్ణా జిల్లా బాపుల పాడు మండలం అంపాపురం గ్రామానికి చెందిన కరణం అప్పారావు తెలిపారు. గత రీ సర్వేలో తన భూమిని తమ పేరుపై ఉన్న ఆన్‌లైన్ నుంచి తొలగించారని ఫిర్యాదు చేశారు. తమ పొలా నికి సంబంధించిన పత్రాలు పరిశీలించి తమ భూమిని తన పేరుపై ఆన్‌లైన్ చేయాలని అభ్యర్థించాడు.

**అప్పులపాలయ్యా..ఆదుకోండి**

గత మార్చి 18న 6 ఎకరాల జీడితోట అగ్నికి ఆహుతై పంటకు పెట్టిన పెట్టుబడి రాక అప్పులపాలయ్యామని అల్లూరు సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం యూ.చీడీపాలెం గ్రామానికి చెందిన పల్లాల అబ్బాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబపోషణ భారంగా మారిందని, తమను ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చాడు.

**కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించండి**

తన భర్త కె.రాఘవేంద్రరాజు ఎస్టీటీఏయూపీ పాఠశాలలలో పనిచేస్తూ అనారోగ్యంతో 2008 జూన్ 28న మరణించాడని వైఎస్ఆర్ జిల్లా దువ్వూరు మండలం క్రిష్టంపల్లె గ్రామానికి చెందిన గుడిమెట్ల మంగమ్మ తెలిపింది. అప్పటి నుంచి కారుణ్య నియామ కం కోసం పలు పర్యాయాలు అధికారులకు అర్జీలు ఇచ్చినా సమ స్య పరిష్కరించలేదని వివరించింది. తన కుమార్తె లీలా మానసకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని అభ్యర్థించారు.

# ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ మంజూరు

- వారికి రూ.645 కోట్ల మేరకు లబ్ధి
- దేశంలోనే మొదటి రాష్ట్రంగా గుర్తింపు
- ప్రసూతి సెలవులు, విరమణ వయసు పెంపు
- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): దీర్ఘకాలంగా ఆశా వర్కర్లు చేస్తున్న కొన్ని ప్రధాన డిమాండ్లను అంగీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ఆదేశాలు జారీ చేసింది. వారికి గ్రాట్యుటీ చెల్లించడంతో పాటు ఆరు నెలల పాటు ప్రసూతి సెలవుల మంజూరు, పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

**గ్రాట్యుటీ చెల్లిస్తున్న మొదటి రాష్ట్రం**

ఆశాలు పనిచేసిన కాలానికి సంవత్సరానికి రూ.5,000 చొప్పున గరిష్ఠంగా పదవీ విరమణ చేసే ప్రతి ఆశాకు రూ.1, 50,000 చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 43,000 మంది ఆశా వర్కర్లు గ్రామస్థాయిలో వివిధ వైద్య ఆరోగ్య పథకాల కింద సేవలందిస్తున్నారు. ప్రభుత్వ అంగీ కారం మేరకు వీరందరికీ గ్రాట్యుటీ చెల్లించడానికి మొత్తం రూ.645 కోట్లు ఖర్చవుతుంది. ఆశాలకు ఈ విధంగా గ్రాట్యుటీ చెల్లిస్తున్న మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ఉన్న తాధికారులు తెలిపారు.

**ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లు**

ఒక్కో ప్రసవానికి ఆరు నెలలు చొప్పున మొదటి రెండు ప్రసవా లకు వేతనాలతో కూడిన సెలవు మంజూరు చేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. దీంతోపాటు ఆరోగ్య సహాయకు ల పదవీ విరమణ వయసును ప్రస్తుతం 60 ఏళ్ల నుంచి 62 ఏళ్ల కు పెంచడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలు జారీ చేశా రు. ఆర్థిక భారమైనా ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లను ఆమోదించి నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● రంపచోడవరంలో వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే శిరీష దేవి

●రైతులు చేపట్టిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం



రంపచోడవరం (చైతన్యరథం): రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. మండలంలోని పోలవరం నుండి రంపచోడవరం వరకూ మంగళవారం అన్నదాత సుఖీభవ ఆనందోత్సవాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత రంపచోడవరం ప్రధాన కేంద్రంలోని టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతపురం గోగుమిల్లి గ్రామంలోని రైతు పారా వెంకన్న భూమిలో పూజ చేసి వరినాట్లు వేశారు. రైతులతో ట్రాక్టర్, ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షులు ఎం.విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఆమె మాట్లాడుతూ... ప్రతీ రైతు మొహంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వధ్యేయమన్నారు. గత ప్రభుత్వం రైతులకు అండజేసిన దానికంటే ఎక్కువ మొత్తంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 అందజేసే క్రమంలో మొదటి విడతగా రైతుల పెట్టుబడికి ప్రోత్సహంగా రూ.7000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ కానుకకు కృతజ్ఞతగా రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులు పండించిన ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన వెంటనే నగదు వారి ఖాతాలకు వేసిన ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ టీడీపీ

● అన్నదాత సుఖీభవ రైతు సంబరం ర్యాలీలో పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యాఖ్యానించారు. సోమవారం కాశీబుగ్గ ఏఎంసి మార్కెట్ యార్డ్ వరకు "అన్నదాత సుఖీభవ" రైతు సంబరం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల హామీ మేరకు.. తొలుత పింఛను పెంచామని, విద్యార్థులందరికీ తల్లికి వందనం అమలు చేశామని, ఇప్పుడు రైతుల ఖాతాల్లో నగదు వేసినట్లు చెప్పాను. ఆగస్టు 15 నుంచి మహిళలకు రాష్ట్రంలో ఎక్కడైనా తిరిగేలా ఆర్టీసీ ఉచిత ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు తెలియజేయడమైనది. ప్రభుత్వ పథకాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించాను. రైతు అండగా మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించిందని, చిన్న, సన్నకారు, రైతులు, కౌలు రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారని తెలియజేశారు. ఒక్కో రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తామని, మొత్తం 3 విడతలుగా ఈ మొత్తాన్ని రైతు ఖాతాలో జమ చేస్తారని, కేంద్రం పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20,000 ఆర్థికసాయం అందిస్తామని, రైతు తనకు ఎన్ని నష్టాలు వచ్చినా.. వ్యవసాయం చేయడాన్ని మాత్రం మానని, దేశానికి అన్నం పెట్టేందుకు చెమటను ధారపోస్తాడని, అలాంటి అన్నదాతలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం 'అన్నదాత సుఖీభవ' అని, గత ప్రభుత్వ హయాంలో 'వైఎస్సార్ రైతు భరోసా' పేరుతో అమలు చేసిన ఈ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ.13,500 వారి ఖాతాల్లో జమ చేయగా.. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఈ మొత్తాన్ని రూ.20 వేలకు పెంచిందని, నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. జమా చేసిన నగదుతో, ప్రతీ రైతు కళ్లల్లో ఆనందం చూస్తున్నామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో రైతన్నలు, మండల, మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు ,మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ఎంజీఆర్

● పాతపట్నంలో 500 ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లతో భారీ ర్యాలీ చేపట్టిన రైతన్నలు... పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే

పాతపట్నం (చైతన్యరథం): అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతోందని నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 ట్రాక్టర్లతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. 'చంద్రన్నా.. సుఖీభవ' అంటూ హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... 'వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారు. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తా'మని తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల పిఎసిఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఐదు మండలాల అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు బాంధవుడు సీఎం చంద్రబాబు

● పాడేరులో ట్రాక్టర్ ర్యాలీ చేపట్టిన అన్నదాతలు... పాల్గొన్న టీడీపీ నేతలు




పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో అన్నదాత సుఖీభవ తొలివిడత రైతుల ఖాతాలో జమ కావడంతో పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో తలారిసింగి నుండి పాతబస్టాండ్ వరకు రైతు సంబర భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్ధిలాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలను తుచా తప్పకుండా అమలు చేస్తుందని, రైతులకు రైతు బంధుగా అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతుల ఖాతాలో నేరుగా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా డబ్బులను ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని, రైతులకు భరోసాగా ఏడాదికి రూ.20వేలు విడతల వారీగా జమ చేయడం జరుగుతుందన్నారు. పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ... గతంలో రైతులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, ఏడాదికి రూ.14వేల రూపాయలు రైతులకు ఇస్తామని హామీ ఇచ్చి... దానిని పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కారం చూపే గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రైతులకు ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతు బాంధవుడిగా సీఎం చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం అవకాశం

విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఆ తర్వాత అది వాయుగుండంగా బలపడి శనివారం నాటికి తీరం దాటొచ్చని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, ఇతర వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వానలు పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం నుంచి శనివారం వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

## దేశభక్తి జ్వాలతో సాగిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

● ప్రధాని మోదీ పిలుపు మేరకు సిక్కోలు గడ్డపై జాతీయ జెండా రెపరెపలు



శ్రీకాకుళం (చైతన్యరథం): దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళంలో సూర్య మహల్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల జంక్షన్ వరకు జరిగిన జాతీయ పతాక ర్యాలీని, స్థానిక ఎమ్మెల్యే గొండు. శంకర్, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్ట్ 15) నాడు జిల్లాలో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్–2047 సంకల్పానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. శాసనసభ్యులు గొండు. శంకర్, మాట్లాడుతూ దేశభక్తితో ఉప్పొంగిన సిక్కోలు ప్రజానీకాన్ని చూస్తుంటే, పులకరించిపోతుందని, దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతీ జవాన్‌కు జోహార్లని, ప్రతీ ఇంట జాతీయ జెండా రెపరెపలాడాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా'లో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని కోరారు. జాతీయ పతాకాన్ని ఇంటిపై ఎగురవేయడంతో పాటు, సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో జెండాతో ఫోటోలు తీసి సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇప్పటికే కార్యక్రమానికి జిల్లాలో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. వాలంటీర్ రిజిస్ట్రేషన్‌లను వెబ్సైట్ https://harghartiranga.com/become-volunteer చేయాలని అదేవిధంగా సెల్ఫీలను తీసుకొని వెబ్సైట్ https://harghartiranga.com/selfie నందు అప్లోడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష పలు కళాశాల విద్యార్థులు, యువకులు, అధికారులు పాల్గొన్నారు.

# 14 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయించాలి..

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సూచన



వినుకొండ (చైతన్యరథం): ఆధునిక వ్యవసాయం తోనే రైతు ఆర్థిక ప్రగతి సాధ్యమని, ఉద్యాన పంటల సాగు దిశగా రైతుల్లో అవగాహన పెంపొందించి ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. మంగళవారం ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఫెర్టిలైజర్స్ డీలర్లు, సహకార సంఘాల సీఈఓ ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ఆర్థిక ప్రగతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వినుకొండ వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతు ఆదాయం వచ్చే పంటల సాగు చేసినప్పుడు నియోజకవర్గం ఆర్థిక ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. మన ప్రాంతంలో 1.30 లక్షల ఎకరాలు సాగు భూమి ఉందని, దానిలో ఈ ఏడాది 14వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రోత్సహించాలని కోరారు. పండ్ల తోటల సాగుతో ఎకరాకు లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చని, ఉద్యాన సాగు పంటలకు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్, మరియు రాయితీలు అందిస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు ఆర్థిక ప్రగతికి బాటలు వేసేందుకు ఈనెల 19వ తేదీన వినుకొండ మార్కెట్ యార్డులో మెగా కిసాన్ మేళ జరుగుతుందని, ఆధునిక వ్యవసాయం-ఆర్థిక ప్రగతి అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని, రైతుల అవగాహన పెంపొందించేందుకు ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి సైంటిస్టులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# పి.గన్నవరంలో 100 ట్రాక్టర్లతో ర్యాలీ

- అన్నదాతలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే



పి.గన్నవరం (చైతన్యరథం): అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన కొనసాగుతోంద'ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సుమారు 100 ట్రాక్టర్లతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి అంబాజీపేట మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ చేపట్టారు. 'అన్నదాత.. సుఖీభవ' అంటూ హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నామన రాంబాబు, మోకా ఆనంద సాగర్, దాసరి వీరవెంకట సత్యనారాయణ (డి. వి), షేక్ సుభాన్, చిట్టూరి శ్రీనివాస్, సంసాని పెద్దిరాజు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, గుడాల ఫణి, మొల్లేటి శ్రీనివాస్,పెదబాబు, సత్తిబాబు రాజు,నక్కా సునీల్, అంబాజీపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం

- తణుకులో 200 పైగా ట్రాక్టర్లతో రైతుల భారీ ర్యాలీ
- సంబరాల్లో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు (చైతన్యరథం): రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. రైతు సంబరాల్లో భాగంగా దాదాపు 200 పైగా ట్రాక్టర్లు ర్యాలీగా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ మంగళవారం తణుకులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ స్వయంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం, ఎన్ఎస్సీ బోస్ రోడ్డు, వేల్పూరు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, ఆపిల్ ఆసుపత్రి, రాష్ట్రపతిరోడ్డు, వెంకటేశ్వర థియేటర్ సెంటర్ మీదుగా నరేంద్ర సెంటర్కు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ... సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన సుఖీభవ పథకంలో తణుకు నియోజకవర్గంలోని 16,500 మంది రైతులకు రూ. 11.50 కోట్లు వారి ఖాతాల్లో రూ. 7 వేలు చొప్పు జమ చేసినట్లు గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయిన రూ. 1600 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించినట్లు తెలిపారు. గత అయిదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఒక క్రమ పద్ధతిలో రైతులకు ఇబ్బందులకు రానీయకుండా నీటి సంఘాలను నియమించుకున్నట్లు తెలిపారు. కాలువల్లో, డ్రైనేజీల్లో పేరుకుపోయిన తూడు తొలగించిచడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సార్వా, దాళ్వాలో రైతులకు ఇబ్బందులు రాకుండా వారికి ఇష్టమైన చోట ధాన్యం విక్రయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. 24 నుంచి 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ ఎన్ఆర్జీఎస్ నిధులతో రైతులకు గోకులం షెడ్లు నిర్మించామన్నారు. రైతులకు కావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు వారి కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. రైతులకు చెల్లించాల్సి బీమాను సైతం చెల్లించకుండా గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్రెడ్డి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. గోనె సంచులు అడిగిన రైతులను సైతం పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న కారుమూరి వెంకటనాగేశ్వరరావు అవహేళన చేశారని గుర్తు చేశారు. ధాన్యం డబ్బులు చెల్లించలేదని అడిగిన రైతులను సైతం ఎర్రిపప్ప అంటూ దుర్భాషలాడినట్లు చెప్పారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

- రామచంద్రపురంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సినీనటుడు నారా రోహిత్, మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సినీ నటులు, యువ నాయకులు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్లు మంగళవారం ఆవిష్కరించారు. రామచంద్రపురం బైపాస్ రోడ్డు సెంటర్లో పసలపూడి వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సుమారు తొమ్మిది లక్షలు వెచ్చించి ఈ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆవిష్కరణ అనంతరం నారా రోహిత్ పార్టీ నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ... తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలుదిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించిన మహానేతగా అభివర్ణించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నటుడిగా, అన్ని రకాల పాత్రలు పోషించిన మహానటుడుగా కీర్తింపబడ్డారన్నారు. కిలో రెండు రూపాయలు పథకం, పేదలకు పింఛన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్ర పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని, ఆయన చేసిన సేవలు చిరకాలం నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లంరాజు, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం నారా రోహిత్ను, మంత్రి సుభాష్ను, శిల్పి వడయార్ను కూటమి నాయకులు సత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# జగ్గంపేటలో 150 ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ

- హాజరైన జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన పార్టీ ఇన్ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్



కాకినాడ (చైతన్యరథం): ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట రావులమ్మ ఆలయం వద్ద నుంచి 150 ట్రాక్టర్లతో బయలుదేరిన ర్యాలీని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ పద్మనాభనగర్ కోనేటి వీధి మెయిన్ రోడ్డు మీదుగా గండేపల్లి మండలం మురారి వెళ్లి అక్కడ నుండి గండేపల్లి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిర్వహించారు. చైతన్యరథంపై రైతు వేషధారణలో ఎమ్మెల్యే నెహ్రూ యాత్రలో పాల్గొన్నారు. యాత్రలో 150 ట్రాక్టర్లు పాల్గొన్నాయి. రైతు కూలీలను పలకరించారు. జయకృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని అన్నదాత సుఖీభవతో రైతులకు మరింత మేలు జరిగిందని ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, మారిశెట్టి భద్రం, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, బొల్లా రెడ్డి రామకృష్ణ పాండురంగ రాంబాబు, అధిక సంఖ్యలో రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలి

రౌతులపూడి (చైతన్యరథం): రౌతులపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీడీవో కుమార్ బాబు నిర్వహించారు. అధికారులంతా సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి అన్నారు. పలు శాఖలపై ఎంపీపీ సమీక్షించారు. ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలను అధికారులు సభ్యులకు తెలియజేశారు. జడ్పీటీసీ సభ్యుడు చిన్నదివాణం, వైస్ ఎంపీపీ సురెడ్డి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం అమర్తలూరు మండలం, కూచిపూడి లాకులు దగ్గర ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, రైతులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ... చివరి ఎకరా వరకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు సంబంధించిన కాలువల్లో పూడిక తీత పనులు ఉంటే చేపట్టాలన్నారు. అనంతరం రైతుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అధికారులతో మాట్లాడి ఆయ పనులను వెంటనే పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ అధికారులు, వేమూరు నియోజకవర్గంలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు అండగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

### లోక్‌సభలో జాతీయ క్రీడా పాలన బిల్లు - 2025పై ప్రసంగించిన ఎంపీ




ఢిల్లీ (చైతన్యరథం): విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జాతీయ క్రీడా పాలన బిల్లు – 2025కు మద్దతు తెలుపుతూ, ఈ బిల్లు "భారతదేశాన్ని నిజమైన క్రీడా శక్తిగా తీర్చిదిద్దే మైలురాయి"గా అభివర్ణించారు. లోక్‌సభలో సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఈ బిల్లుపై ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర క్రీడా శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియా విజనరీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, బీసీసీఐ వంటి స్వతంత్ర, స్వావలంబన క్రీడా సంస్థలకు ఈ బిల్లు ఇచ్చే ప్రోత్సాహాన్ని కొనియాడారు. బీసీసీఐ గ్రామీణ క్రికెట్ ప్రతిభను జాతీయ వేదికకు తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రీడల అభివృద్ధికి తీసుకున్న దూరదృష్టి చర్యలను ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయకత్వంలో ఆఫ్రో-ఏషియన్ క్రీడలను విజయవంతంగా నిర్వహించి, ఎనిమిది స్టేడియాలు, అనేక శిక్షణా అకాడమీలను నిర్మించి, హైదరాబాద్‌ను క్రీడా కేంద్రంగా మార్చిన విషయాన్ని ప్రస్తావించారు. అమరావతిలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, అలాగే 2024-29 ఏపీ స్పోర్ట్స్ పాలసీని ప్రవేశపెట్టారని, ఈ పాలసీ క్రీడాకారులకు 3% ఉద్యోగ రిజర్వేషన్, దేశంలోనే అత్యధిక నజరానాలను పతక విజేతలకు అందజేస్తుందని చెప్పారు. గ్రామీణ స్థాయి క్రీడల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, యువకుడు, చురుకైన, భవిష్యత్తు పై విజన్ కలిగిన నాయకుడంటూ రాష్ట్ర విద్య ఐటీల శాఖల మంత్రి నారా లోకేష్‌ని ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. ఏపీలో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మైదానం, వార్షిక క్రీడా పోటీలు నిర్వహణను లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇందు వల్ల పిల్లలు చిన్ననాటి నుంచే క్రీడలతో మమేకమవుతారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా, తను స్వయంగా 147 ప్రభుత్వ పాఠశాలల మైదానాలను శుభ్రపరిచి ఆడుకునే విధంగా సిద్ధం చేయించడమే కాక, తొమ్మిది రకాల క్రీడా కిట్లను పంపిణీ చేసినట్లు వివరించారు. కేంద్రం "ఖేలో ఇండియా" పథకం కింద ప్రాజెక్టుల సంఖ్యను టియర్-2, టియర్-3 నగరాలకు, ముఖ్యంగా విజయవాడకు పెంచాలని ఆయన కోరారు. గ్రామీణ స్థాయిలో 147 పాఠశాల మైదానాల అభివృద్ధి, క్రీడా కిట్ల పంపిణీ వంటి తన కృషిని ప్రస్తావిస్తూ, మంత్రి నారా లోకేష్ ఆలోచనలను మరోసారి ప్రశంసించారు.

## బీసీలకు బ్యాక్ బోన్ కూటమి ప్రభుత్వం

గుంటూరు (చైతన్యరథం): బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం బ్యాక్ బోన్ గా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌తో కలిసి స్థానిక పాత గుంటూరులోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ కుటుంబాల వారు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని ఇచ్చిన హామీని చెప్పినట్టు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణుల జీవితాలు ఎలాంటి ఎదుగూబొదుగూ లేకుండా ఉన్నాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట అనేక నిబంధనలు పెట్టి మోసం చేసిందని విమర్శించారు.

## ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నందమూరి రామకృష్ణ

### •నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్



ఖమ్మం (చైతన్యరథం): టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, దమ్మపేట మండలం, నాచారం గ్రామంలో నూతనంగా తెలుగు ప్రజల ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ మంగళవారం ప్రారంభించారు. తొలుత రామకృష్ణ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ... ఎన్టీఆర్ గురించి రామకృష్ణ ఉత్సాహపూరిత ప్రసంగం చేశారు. సంక్షేమ పథకాలకు తారకమంత్రం ఎన్టీఆర్ అని, ఢిల్లీ కోటలను కదిలించిన నిష్కళంక రాజకీయ నాయకుడు 'నందమూరి' అని పేర్కొన్నారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ప్రజల హృదయాల్లో మాజీ సీఎం ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారని, నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది. తెలంగాణలో పటేల్ వ్యవస్థను రూపుమాపారు. ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజా నాయకుడు, ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవం. ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపం. తెలుగుదేశం పార్టీ స్థాపించాలన్న తారకరాముడి అనూహ్య నిర్ణయానికి ఢిల్లీ కోటలే కదిలాయి. ఢిల్లీ నాయకుల్ని బెంబేలెత్తించి తెలుగోడి సత్తాను చాటిన మహానాయకుడు ఎన్టీఆర్. సినీవినీలాకాశంలోనూ ధృవతారగా వెలుగొందారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం

### ● విజయవాడలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): బీసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి టీడీపీ నాయకులు కొనకల్ల బుల్లయ్య డివిజన్ బీసీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... బీసీల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోంది, ఎవరైతే బీసీ సోదరులు ఉన్నారో వాళ్ళందరికీ ఈ పథకాలు ఎంతో ఉపయోగపడతాయి అని, నాయీ బ్రాహ్మణ సోదరులకు వారి షాపుల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా చేనేత కార్మికులకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోందని, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి, చేనేత కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఈ సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. హ్యాండ్లూమ్ వారికి 200 యూనిట్ల నుండి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనివల్ల హ్యాండ్లూమ్ పరిశ్రమకు ఊతమిస్తుంది. అంతేకాకుండా చేనేత సోదరులకు ప్రతి సంవత్సరం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.

## బీసీల అభివృద్ధే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ● విజయవాడ పశ్చిమ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వం చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తాము... రాయితీ అందిస్తామంటూ మోసపూరిత మాటలతో బీసీలను నట్టేట ముంచింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నందుకు రాష్ట్రంలో బీసీలందరూ ఎంతో ఆనందంగా వున్నారని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు నియోజకవర్గ టిడిపి నాయకులు చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించిన ఉచిత విద్యుత్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చైర్మన్ డూండీ రాకేష్ తో పాటు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ... సూపర్ సిక్స్ హామీల్లోని అన్ని హామీలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడూ సీఎం చంద్రబాబు నాయుడు అండగా వుంటారని తెలిపారు. కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించడం ద్వారా బడుగు బలహీన వర్గాల వారిని పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు కట్టుబడి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కుల వృత్తుల్లో వున్న ప్రతి ఒక్కరిని అభివృద్ది చేసేందుకు ఎన్డీయే కూటమి సహకరిస్తుందని, బీసీల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళుతున్నారన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా నిర్వహించిన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలకు వున్న సమస్యలు ఉన్నాయో తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.

కార్పొరేటర్ ఉమ్మడి చంటి మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విధ్యుత్ అమలు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.

# కాలానుగుణంగా యువత తమ ప్రతిభాపాటవాలు మెరుగుపరుచుకోవాలి : ప్రత్తిపాటి పుల్లారావు




చిలకలూరిపేట (చైతన్యరథం): గ్రామీణ యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని... విద్యతో పాటు ఇతర ప్రతిభాపాటవాలు పెంచుకుంటేనే యువత తాము అనుకున్నరంగాలలో రాణించగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. రూరల్ మండలం మద్దిరాలలోని సాధినేని చౌదరయ్య కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి యువతీయువకుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఎంతో ముందుచూపుతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, తెలుగు యువత అపారమేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారని, ఇప్పుడు ఆయనే ఏ.ఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్), క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వేగంగా మార్పుల్ని గమనించి తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవడంలో తెలుగువారిదే అగ్రస్థానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రపంచంలో భారతీయులకు ఒకప్రత్యేక గౌరవమర్యాదులున్నాయని, వారిలో తెలుగువారికి మరింత గుర్తింపు లభిస్తుందంటే కారణం.. మన మేధస్సు... మనల్ని సమర్థంగా తయారుచేసే నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**గ్రామీణ యువత నైపుణ్యాలు పెంచుకొని లక్ష్యసాధన దిశగా సాగాలి**

గ్రామీణ ప్రాంత యువత ఆత్మన్యూనతకు లోనుకాకుండా.. తమకునచ్చిన రంగంలో రాణించే దిశగా తగిన శిక్షణ తీసుకోవాలని, ఆంగ్లంపై పట్టుపెంచుకోవడం ఎవరికీ కష్టంకాదని, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడితే అందరూ మెరికల్లా తయారవుతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉద్యోగం రావడంలేదన్న నిరాశానిస్పృహలు వీడి.. యువత లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులేయాలన్నారు. కసి.. పట్టుదల... లక్ష్య సాధన ఉంటే గ్రామీణ యువత ఏదైనా సాధించగలదని ప్రత్తిపాటి తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీలు కూడా అభ్యర్థుల ఎంపికలో గ్రామీణ యువతకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే కొన్ని నెలలు వారికి సరైన శిక్షణ ఇచ్చి, వారితో పనిచేయించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సాధినేని హనుమంతరావు, డైరెక్టర్ శివప్రసాద్, ఎంఈవో నరసింహారావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల ముందుకు రావాలి

**•ప్రతి పైసా పేదవాడి సంక్షేమానికి ఖర్చు చేస్తున్నాం : యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో కోటి రూపాయల ఖర్చుతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని సోమవారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి కేశవ్ ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణం ద్వారా గ్రామస్తులు, డాక్టర్ రమేష్ ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ సొంత గ్రామంలో మౌలిక వసతులు కల్పన కోసం కొంత మొత్తాన్ని కేటాయించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అప్పుల సంసారాన్ని ఈదుతూ ముందుకు సాగుతున్నామని తెలిపిన ఆయన రూ.10 లక్షల కోట్ల అప్పుతోపాటు, రూ. 1.25 లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు వారసత్వంగా రాగా మరోవైపు అమరావతి, పోలవరం, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రోజుకు 18 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నామని పని విషయంలో ముఖ్యమంత్రితో పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నట్లు పయ్యావుల తెలిపారు. ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ తల్లికి వందనం అన్నదాత సుఖీభవ వంటి పథకాలను ఇష్టంతో అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పైసా పేదల అభివృద్ధి సంక్షేమం కోసమే ఖర్చు చేస్తున్నామని జల్సాలు ధూబరా ఖర్చులకు దూరంగా ఉంటున్నట్లు పయ్యావుల స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రకటించిన పి -4 పథకంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పయ్యావుల సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం తపన పడుతున్న రిటైర్డ్ ఇంజనీర్ సీతారామయ్య ఆయన కుమారుడు డాక్టర్ రమేష్ లను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. గన్నవరంను మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని అనునిత్యం కోరుతున్నారని, మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ లో పరిశ్రమలు రావడానికి యార్లగడ్డ చేసిన కృషి అభినందనీయమన్నారు పోలవరం కాలవపై మోటర్లు ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయటం సాధ్యం కాదని తాను చెప్పిన వెంటనే సొంత నిధులతో మోటర్లు కొనుగోలు చేసి రైతులకు అందించిన ఘనత యార్లగడ్డకే సొంతమన్నారు.

# ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలి : మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె (చైతన్యరథం): క్షేత్ర స్థాయి ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు.. నేటి మధ్యాహ్నం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యక్షంగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



# కనిగిరిలో అన్నదాత సుఖీభవ రైతు సంబర సభ

**•250 ట్రాక్టర్లతో పండుగ వాతావరణంలో భారీ ర్యాలీ**




కనిగిరి (చైతన్యరథం): కనిగిరిలో అన్నదాత సుఖీభవ రైతు సంబర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 250 ట్రాక్టర్లతో పండుగ వాతావరణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. అమరావతి గ్రౌండ్స్ నుంచి ట్రాక్టర్లతో ప్రారంభమైన భారీ ర్యాలీ చర్చి సెంటర్, ఒంగోలు బస్టాండు అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి చెక్ పోస్ట్ మీదుగా ఏఎంసీకి చేరుకుంది. అనంతరం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో 46.86 లక్షల మందికి రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ చేయడం జరిగిందని, కనిగిరి నియోజకవర్గంలో 49,981 మంది రైతులకు రూ.83.96 కోట్లు కాగా మొదటి విడతలో 28.38 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు, యంత్రాలు, యంత్ర పరికరాలు ఇచ్చి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబు చేసిన మంచి పనికి రైతులు ఇంత భారీగా తరలి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల అందరి సమైక్య కృషి వలనే ఈరోజు మనం అధికారంలోకి వచ్చామని, యువగళం సారధి నారా లోకేష్ చూపిన మార్గంలో మనం ముందుకు వెళ్లి ప్రజల్లోకి వెళ్తామన్నారు. రాబోయే రోజుల్లో కూడా కనిగిరిలో టీడీపీ జెండా ఎగరాలి అందుకు ఇప్పటి నుంచే అందరం కష్టపడదామన్నారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు.

# మేం హామీ ఇచ్చాం - నెరవేర్చాం.. అన్నదాతలే మా ప్రథమ ప్రాధాన్యం

**• గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



గిద్దలూరు (చైతన్యరథం): రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని, అన్నదాతలే మా ప్రథమ ప్రాధాన్యం అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డు నుండి కుమ్మరాంకట్ట సెంటర్ వరకు అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా నియోజకవర్గంలోని రైతు సోదరులు సుమారు 450 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని, విత్తనం కొనుగోలు నుంచి పంట విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, రైతులకు సబ్సిడీకి యంత్రాలు, యంత్ర పరికరాలు ఇస్తున్నామని, గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కనీసం రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేక చిల్లులు పడ్డ గోనె సంచులు ఇచ్చిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. గత 5 ఏళ్లలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దీనికి కారణం జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. జగన్ పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసుపుస్తకాల పైనా తన బొమ్మ వేసుకున్నారని, మేం రాజముద్రతో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని, అన్నదాత సుఖీభవ పథకం కింద, రాష్ట్రంలోని ప్రతి రైతుకు రూ. 20,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని, వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ నీటితో కళకళలాడుతున్న రిజర్వాయర్లు, 90% నీటితో నిండి ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సేకరణ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పంట డబ్బులు జమ చేయబడ్డాయని, మామిడి, మిర్చి, పొగాకు రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం చూసిందని, వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ.300 కోట్ల పంట నష్ట పరిహారం అందించిందని, సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయని, రాయలసీమకు వరప్రదాయిని అయిన హంద్రీ నివా సుజల స్రవంతితో పాటు పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేశామని, ఆగష్టు 15 వ తేదీన మహిళకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

# రైల్వే మంత్రి దృష్టికి రాప్తాడు, ధర్మవరం రైల్వే సమస్యలు

**●ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్న ఇంటికి జిల్లా టీడీపీ నాయకులతో కలిసి వెళ్లిన పరిటాల సునీత, శ్రీరామ్**



రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం సహచర ఎమ్మెల్యేలతో కలిసిన ఢిల్లీకి వెళ్లిన పరిటాల సునీత, శ్రీరామ్‌లు వారితోపాటు మంగళవారం రైల్వే మంత్రి సోమన్నను కలిశారు. సోమన్న ఆహ్వానం మేరకు ఎంపీలు పార్థసారథి, లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, సురేంద్ర బాబు, వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్. ఎస్. రాజు, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ ఆయన ఇంటికి వెళ్లి అల్పాహార విందులో పాల్గొన్నారు. అలాగే రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో పాటు, టిడిపి ఎంపీ హరీష్ బాలయోగిని కూడా కలిశారు. ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్‌ను సందర్శించారు. రైల్వే మంత్రి సోమన్న ఎంపీలు, ఎమ్మెల్యే లను సునీత కుమారులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. ఇదే సందర్భంలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని రైల్వే సమస్యలను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వలన పెద్దవాళ్లు, స్కూల్ పిల్లలు, రోజువారి కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు జరిగిన 5మంది చనిపోయారని.. వారి వివరాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరంకు 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 200 కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

# మడకశిరలో మరిన్ని భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయండి

**● కేంద్రమంత్రి కుమారస్వామికి ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు విజ్ఞప్తి**



మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గానికి శాంక్షన్ చేసిన డిఫెన్స్ పరిశ్రమకు వీలైనంత త్వరగా శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర భారీ ఉక్కు, పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమార్ స్వామిని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి కుమారస్వామిని ఎం.ఎస్.రాజుతో పాటు అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటప్రసాద్ కలిశారు. బెంగళూరు విమానాశ్రయానికి కేవలం 2గంటల ప్రయాణం దూరంలోనే మడకశిర నియోజకవర్గం ఉందని కేంద్రమంత్రికి ఎం.ఎస్.రాజు వివరించారు. భారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు మడకశిర నియోజకవర్గం, ఆగళి మండలంలో అనువైన భూములు పెద్దమొత్తంలో ఉన్నాయని, వాటిలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన చొరవ తీసుకోవాలని కోరారు. మడకశిర నియోజకవర్గానికి అందుబాటులో అంతర్జాతీయ విమానాశ్రయం, 4వే రోడ్ లైన్లు ఉన్నాయని తెలిపారు. డిఫెన్స్ పరిశ్రమను త్వరగా ప్రారంభిస్తే నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. త్వరలోనే డిఫెన్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎం.ఎస్.రాజుకి కేంద్రమంత్రి కుమారస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు

**● నాయీ బ్రాహ్మణలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్... సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



బనగానపల్లె (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాయీ బ్రాహ్మణకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం శు భపరిణామమన్నారు. నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా సెలూన్ షాపులకు అందిస్తోన్న ఉచిత విద్యుత్‌ను... 200 యూనిట్లకు నేడు కూటమి ప్రభుత్వం పెంచిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. బనగానపల్లె నాయీ బ్రాహ్మణ సోదరులు... కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా తమ అభినందనలు తెలిపేందుకు మంగళవారం బనగానపల్లెలో నాయీ బ్రాహ్మణులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సెలూన్ షాపులకు విద్యుత్ మీటర్లు లేవని నాయీ బ్రాహ్మణులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఒకటి లేదా రెండో రోజుల్లో విద్యుత్ మీటర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా నిలిచి, వారి భవితకు చేయూత అందిస్తోన్న నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి.. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సోదరులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశంపార్టీ బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం.. బీసీలకు వెన్నుదన్నుగా నిలవాలనే ఆ కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. నాయి బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే దేవాలయాల్లో కేశఖండన చేసే నాయి బ్రాహ్మణుల జీతాలను రూ.25 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. తాజాగా సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అర్హులైన నాయీ బ్రాహ్మణులందరికీ.. గతంలో ఉన్న 150 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను నేడు మా కూటమి ప్రభుత్వంలో 200 యూనిట్లకు పెంచడం జరిగిందన్నారు.

# నాయీ బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం

**●సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ : మంత్రి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల (చైతన్యరథం): రాష్ట్రంలోని సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ 200 యూనిట్ల వరకు అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నంద్యాల నాయీ బ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో పట్టణంలోని 28వ వార్డు మరియు 36వ వార్డు నందు నిర్వహించిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... చిరు వ్యాపారులను ప్రోత్సహిస్తూ సామాజిక సమానత్వం సాధించడానికి నాయి బ్రాహ్మణ సోదరుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.25,000కు పెంపుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40,000 సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నామని అన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెంచిన పింఛన్ 4,000, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానుందన్నారు."బడుగు బలహీన వర్గాల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన హామీలను ఎన్ని కష్టాలు ఎదురైనా నెరవేరుస్తామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**● వందలాది ట్రాక్టర్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా భారీ ర్యాలీ... సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**




పుట్టపర్తి (చైతన్యరథం): ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్‌లో వందలాది ట్రాక్టర్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీకి సుమారు వందలాది మంది రైతులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. ఈ ర్యాలీ గణేష్ సర్కిల్, సాయి ఆరామం, ఆర్టీసీ డిపో, చిత్రావతి రోడ్డు, కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్కపట్నం, బుక్కపట్నం చెరువు కట్టపై,కొత్త చెరువు పట్టణం నెహ్రూ సర్కిల్, మీదుగా మార్కెట్ యార్డు వరకు రైతు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ,2,342.92 కోట్లు రైతు ఖాతాకు మంజూరు చేసామని తెలిపారు.సత్యసాయి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2,65,040 రైతులకు రూ.180 కోట్ల 87 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందజేసినట్లు వెల్లడించారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞత చెప్పాలని కోరారు. ప్రజలు ఇచ్చిన మంచి తీర్పుతో రాష్ట్రంలో 164 సీట్లతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. వైసీపీ కేవలం 11 సీట్లకు మాత్రమే ప్రజలు పరిమితం చేశారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ నాయకుడిగా రైతుల మదిలో నిలిచిపోయారని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ పడిన ధాన్యం కొనుగోలు బకాయి నిధులు 1600 కోట్లు కూటమి ప్రభుత్వం రైతులకు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 26 కోట్లతో 610 సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని అంతేకాకుండా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ శతజయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన వెంటనే ప్రభుత్వం బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక జీవో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్ట్

## - కేంద్ర క్యాబినెట్ నిర్ణయం



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో సెమీ కండక్టర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ మంగళవారం నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బీ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు కూడా ఆమోదం తెలిపింది.

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టంకు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా భారీ స్థాయిలో ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి. టెలికాం, ఆటోమోటివ్, డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది.

కాగా కేంద్ర క్యాబినెట్ కొత్తగా ఆమోదించిన నాలుగు సెమీకండక్టర్ తయారీ ప్లాంట్ల నిర్మాణ పనులు అతి త్వరలోనే ప్రారంభమవుతాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. గతంలో మంజూరైన ఆరు ప్లాంట్లకు అనుమతులన్నీ రికార్డు సమయంలోనే వచ్చాయన్నారు. చాలావరకు 100 రోజుల్లోనే అనుమతులు వచ్చేశాయని.. ఆరు నెలల వ్యవధిలోనే వారు తమ డిజైన్, నిర్మాణాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకటించిన వాటి విషయంలోనూ అదే పురోగతి ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సీఎంలు ఇప్పుడే తనతో మాట్లాడారని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీకి వారు కృతజ్ఞతలు చెప్పారని తెలిపారు. రికార్డు సమయంలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తనకు హామీ ఇచ్చారన్నారు.

# సింధూ జలాలపై కాళ్లబేరానికి పాకిస్థాన్



న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాలతో పాకిస్థాన్ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఒక వైపు ఆ దేశ మిలటరీ చీఫ్, కొందరు మంత్రులు బెదిరింపులకు దిగుతుంటే.. ఆ దేశ విదేశాంగశాఖ మాత్రం సింధూ జలాల కోసం అభ్యర్థిస్తోంది. ఉగ్రవాదులు దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌కు సింధూ జలాలను ఆపేస్తూ.. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్, మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా.. మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా భారత్‌ను కోరింది. ఈ ఒప్పందాన్ని పూర్వం మాదిరిగానే కొనసాగించాలని విజ్ఞప్తి చేసింది.

మరోవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి ఆసిమ్ మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకుంటున్నారు. భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం.. అని మునీర్ ఇటీవల అమెరికాలో ఒక కార్యక్రమంలో మాట్లాడినట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. ఆ దేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఈ నేపథ్యంలో నీటిని విడుదల చేయాలని భారత్‌ను పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థించడం గమనార్హం. సింధు జలాల ఒప్పందాన్ని అనుసరించి.. ఈ నదీ జలాల విడుదలను వెంటనే పునరుద్ధరించాలని భారత్‌ను కోరింది. ఈ ఒప్పందంలో భాగంగా చేసుకున్న హామీలను నమ్మకంగా అమలు చేయాలని భారత్‌ను కోరింది. ఈ మేరకు పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంగళవారం తన ఎక్స్ ఖాతా వేదికగా భారత్‌కు కోరింది.

1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. పహల్గాం ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును భారత్ నిలిపివేయడంతో దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. జలాశయాల్లో నీటిమట్టం దారుణంగా పడిపోయింది. ఇక వాటినుంచి నీటిని తీసుకోలేని స్థితి ఎదురవుతోంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన రైతులకు ఖరీఫ్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. భారత్ నిర్ణయంతో 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాక్ అంచనా వేసింది. అయితే ఉగ్రవాదంపై పాక్ తీరు మారే వరకూ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది.

# జస్టిస్ వర్మ అభిశంసన తీర్మానాన్ని స్వీకరించిన స్పీకర్

## - విచారణకు ముగ్గురు సభ్యులతో ప్యానెల్



న్యూఢిల్లీ: ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఘటనపై విచారణకు ముగ్గురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు సీజే జస్టిస్ మణీందర్ మోహన్, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు ఈ ప్యానెల్లో సభ్యులుగా ఉన్నారు. కమిటీ తన నివేదికను వీలైనంత త్వరగా సమర్పించాలని స్పీకర్ సూచించారు. అవినీతి వ్యతిరేక పోరాటంలో పార్లమెంటు ఐక్యంగా ఉంటుందన్నారు. స్పీకర్ ఏర్పాటు చేసిన కమిటీకి ఘటనకు సంబంధించి సాక్షులను పిలిచి ప్రశ్నించే అధికారం కూడా ఉంటుంది. నివేదికను తొలుత స్పీకర్‌కు సమర్పిస్తారు. ఆ తర్వాత సభలో ప్రవేశపెట్టి దానిపై ఓటింగ్ నిర్వహిస్తారు. అభిశంసన తీర్మానంపై 146 మంది ఎంపీలు సంతకాలు చేసిన విషయం తెలిసిందే.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని వేశారు. నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని ఆ కమిటీ తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

# అధునాతన సౌకర్యాలతో ఎంపీలకు ఫ్లాట్స్



న్యూఢిల్లీ: ఎంపీలకు ఢిల్లీలో అధునాతన సౌకర్యాలతో కొత్త ఫ్లాట్స్ రెడీ అయిపోయాయి. సెంట్రల్ ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో 184 మంది ఎంపీల కోసం కొత్త గృహ సముదాయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కొత్త కాంప్లెక్స్‌లో నాలుగు నివాస టవర్లు ఉన్నాయి. ఒక్కొక్కటి 23 అంతస్తులు, మొత్తం 184 ఫ్లాట్‌లు. ప్రతి ఫ్లాట్ దాదాపు 461.5 చదరపు మీటర్లు (సుమారు 5,000 చదరపు అడుగులు) విస్తరించి ఉంది.

ప్రతి ఫ్లాట్‌లో అటాచ్డ్ డ్రెస్సింగ్ రూమ్‌లు, బాత్రూమ్‌లతో కూడిన ఐదు బెడ్ రూమ్‌లు, మాడ్యులర్ వార్డ్‌రోబ్‌లు, డ్రాయింగ్, డైనింగ్ రూమ్, ఫ్యామిలీ లాంజ్, బాల్కనీలు ఉన్నాయి. ప్రతి అపార్ట్‌మెంట్‌లో ఎంపీ, ఆయన సహాయకుడి కోసం ప్రత్యేక కార్యాలయాలు ఉన్నాయి. రెండు కార్యాలయాలలో అటాచ్డ్ టాయిలెట్‌లు ఉన్నాయి. వాటితో పాటు కిచెన్‌లు, బాత్రూమ్‌లతో కూడిన రెండు ప్రత్యేక సిబ్బంది క్వార్టర్‌లు ఉన్నాయి. ఎంపీలు, సిబ్బంది, వారి సహాయకుల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు కూడా ఉన్నాయి. ఫ్లాట్‌లలో చిమ్నీలతో కూడిన మాడ్యులర్ కిచెన్‌లు ఉన్నాయి. అపార్ట్‌మెంట్‌లో డబుల్-గ్లేజ్డ్ యూపీవీసీ కిటికీలు, కార్యాలయంలో చెక్క ఫ్లోరింగ్, మాస్టర్ బెడ్‌రూమ్, ఇతర చోట్ల విట్రిఫైడ్ ఫ్లోరింగ్, వీఆర్‌వీ సిస్టమ్ ద్వారా సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇంకా, వీడియో డోర్ ఫోన్‌లు, వైఫై, కేంద్రీకృత కేబుల్ టీవీ, ఈపీఏబీఎక్స్ టెలిఫోన్‌లు, పైప్డ్ నేచురల్ గ్యాస్, ఆర్వో వాటర్ సిస్టమ్‌లు, రిఫ్రిజిరేటర్లు, కిచెన్ గీజర్‌లు ఉన్నాయి.

ఇవే కాకుండా ఈ హౌసింగ్ కాంప్లెక్స్‌లో ఆరు అంతస్తుల అమెనిటీ బ్లాక్ హౌసింగ్ షాపులు, సర్వీస్ సెంటర్, డిస్పెన్సరీ, కమ్యూనిటీ హాల్, క్యాంటీన్, క్లబ్, జిమ్, యోగా గదులు, అతిథి వసతి గృహాలు ఉన్నాయి. రెండు బేస్‌మెంట్ స్థాయిలు, స్టిల్ట్, పార్కింగ్ ప్రాంతాలలో 612 వాహనాలకు పార్కింగ్ అందుబాటులో ఉంది.

# గణాంకాలు, వివరాలతో సిద్ధంగా ఉండండి

## - ఎస్ఐఆర్‌పై విచారణ సందర్భంగా ఈసీకి సుప్రీంకోర్టు సూచన



న్యూఢిల్లీ: ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన ప్రూఫ్ కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్లయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- ఎస్ఐఆర్) నిర్వహించాలన్న భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది..

విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు.. గతంలో నమోదైన మరణాల సంఖ్య.. ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది.

బీహార్‌లో ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బీహార్లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.

ఇదిలా ఉండగా.. బీహార్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

చైతన్యరథం



# శాంతికి సహకరిస్తాం

## ఉక్రెయిన్ అధ్యక్షుడికి స్పష్టం చేసిన ప్రధాని మోదీ

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదం శాంతియుత, సత్వర పరిష్కారానికి సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈమేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీకి స్పష్టం చేశారు. ఆయనతో మోదీ సోమవారం ఫోనులో మాట్లాడారు. ఆ విషయాలను ఇద్దరు నేతలూ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని జెలెన్స్కీతో మోదీ తెలిపారు. శాంతి యత్నాలకు మోదీ మద్దతు పలకడాన్ని జెలెన్స్కీ ప్రశంసించారు. "ఉక్రెయిన్ పౌరులకు మద్దతుగా మాట్లాడిన మోదీకి కృతజ్ఞతలు. మా నగరాలు, గ్రామాలే లక్ష్యంగా రష్యా చేపడుతున్న దాడుల గురించి ఆయనకు వివరించాను. ఉక్రెయిన్ శాంతి ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంతోపాటు యుద్ధం ముగింపు వ్యవహారంలో మా భాగస్వామ్యం ఉండాలన్న వైఖరికి భారత్ సానుకూలంగా ఉండటం సంతోషకరం" అని జెలెన్స్కీ పేర్కొన్నారు. మరోవైపు రష్యా ముడి చమురును భారత్ కొనుగోలు చేయడాన్ని ఆయన ప్రస్తావించారు. యుద్ధాన్ని కొనసాగించే రష్యా ఆర్థిక శక్తిని బలహీన పరిచేందుకు ఆ దేశ ఇందన.. ముఖ్యంగా చమురు ఎగుమతులను పరిమితం చేయాలని జెలెన్స్కీ కోరారు. ఈనెల 15న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ మధ్య అలస్కాలో భేటీ జరుగనున్న క్రమంలో జెలెన్ స్కీతో మోదీ ఫోన్ సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది.

# డ్రాగన్‌తో డీల్‌కు మళ్లీ గడువు

## - 90 రోజులు వెనక్కి తగ్గిన డొనాల్డ్ ట్రంప్



వాణిజ్య ఒప్పందం విషయంలో చైనాను దారికి తెచ్చుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న బెదిరింపుల ప్రయత్నాలు ఫలించడం లేదు. చైనా విషయంలో ట్రంప్ ధోరణి అడుగు ముందుకి.. రెండడుగులు వెనక్కి అన్నట్టే కనిపిస్తోంది. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా భారత్‌పై సుంకాలతో విరుచుకుపడుతోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనా విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది. డ్రాగన్‌పై తొలుత సుంకాల మోత మోగించిన ఆయన.. ఆ దేశంతో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేశారు. వాణిజ్య ఒప్పందం చర్చల గడువును పొడిగించినట్టు చైనా కూడా తన అధికారిక మీడియాలో పేర్కొంది. చైనాతో వాణిజ్య ఒప్పందానికి తొలుత విధించిన 90 రోజుల గడువు మంగళవారం అర్ధరాత్రి ముగియనున్న నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు పోటాపోటీగా పరస్పర సుంకాలు (100శాతానికిపైగా) విధించుకున్న అమెరికా, చైనాలు.. ఆ తర్వాత వాటిని రద్దు చేసుకున్నాయి. ప్రస్తుతం చైనానుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై 30శాతం సుంకాలను మాత్రమే అమెరికా అమలు చేస్తోంది. భారత్‌పై 25శాతం అమలు చేస్తుండగా.. ఈనెల 27నుంచి మరో 25 శాతం వసూలు చేసేందుకు సిద్ధమైంది.

భారత్ సహా ప్రపంచ దేశాలపై సుంకాలు విధించిన ట్రంప్.. ఆయా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను చేసుకుంటున్నారు. కానీ, చైనాతో మాత్రం ఇప్పటివరకు డీల్ పూర్తికాలేదు. దీనిపై చర్చలు జరిపేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నప్పటికీ కొన్ని అంశాల్లో ఏకాభిప్రాయానికి రానట్టు తెలుస్తోంది. ఈ ఏడాది చివరిలో అమెరికా, చైనా అధ్యక్షుల భేటీ జరగనుండగా.. తాజా విరామం వాణిజ్య ఒప్పందంపై చర్చలకు మార్గం సుగమం చేసినట్టు తెలుస్తోంది. ఇదే అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ.. సుంకాల విషయంలో చైనా సమస్య కొంచెం సంక్లిష్టంగా ఉంటుందన్నారు. రష్యానుంచి చమురు కొనుగోలుతో ముడిపెట్టలేని అనేక ఇతర అంశాలు ఇరు దేశాల సంబంధాలను ప్రభావితం చేస్తాయన్నారు. అదే రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలతో విరుచుకుపడుతున్నారు. చైనా కూడా రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే.

# లాడెన్‌కు మునీర్‌కు తేడా లేదు

## పెంటగాన్ మాజీ అధికారి రూబిన్ వ్యాఖ్యలు



అమెరికా పర్యటనలో ఉండగానే పాక్ సైన్యాధిపతి అసీం మునీర్ అణు బెదిరింపులకు పాల్పడిన ఘటనపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసీం మునీర్‌కు, అల్‌ఖైదా మాజీ చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు పెద్ద తేడా లేదని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. అమెరికా గడ్డపై ఉండి పాక్ ఆర్మీచీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో ఒక దేశంగా పాక్ దాని బాధ్యతలు నిర్వహించగలుగుతుందా? అనే ప్రశ్నలు అనేకమంది ప్రజల్లో లేవనెత్తుతున్నాయన్నారు. ఈ సందర్భంగా అసీం మునీర్ ప్రవర్తన ఒసామా బిన్ లాడెన్‌లాగ ఉందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ట్రంప్ పరిపాలనాధికారులు వెంటనే ఖండించి.. దేశంనుంచి బహిష్కరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పాక్‌పై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో నాశనం చేస్తామని బెదిరిస్తున్న పాక్.. చట్టబద్ధమైన దేశంగా ఉండే హక్కును కోల్పోయిందన్నారు.

### భారత్‌కు మద్దతుగా..

ఇటీవల భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాలపై కూడా రూబెన్ మాట్లాడారు. భారత ప్రధాని మోదీ దేశ హక్కులకు ప్రాధాన్యమివ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్యూఢిల్లీని లక్ష్యంగా చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ప్రస్తుత పరిపాలనా విధానం మారిన తర్వాత భారత్- యూఎస్ సంబంధాలు గణనీయంగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఒక వ్యాపారవేత్త అని.. చెడు శాంతి ఒప్పందం యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తుందనే విషయం ఆయనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ప్రవాస పాకిస్థానీయులతో మునీర్ మాట్లాడుతూ సింధూ నదీ జలాల అంశాన్ని ప్రస్తావించడం తెలిసిందే. నీటిని అడ్డుకోవడానికి ఆనకట్టలు కడితే పేల్చేస్తామని, తమ దేశ మనుగడకు ప్రమాదం ఏర్పడితే సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో నాశనం చేస్తామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేయడంపై దుమారం రేగుతోంది. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా స్పందించింది. అణు బెదిరింపులకు భయపడేది లేదని, దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేయడం తెలిసిందే.

# ఉగ్రసంస్థగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్

## - కెనడా నేతల డిమాండ్



కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆగడాలపై ఆందోళన వ్యక్తమ వుతోంది. కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పు లు జరగడం, ఇందులో బిష్ణోయ్ పాత్ర ఉండటం స్థానికంగా కలకలం రేపింది. ఈ నేప థ్యంలో బిష్ణోయ్ గ్యాంగును ఉగ్ర సంస్థగా ప్రక టించాలని కోరుతూ మార్క్ కార్నీ ప్రభుత్వానికి కన్జర్వేటివ్ పార్టీ లేఖ రాసింది. సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అందులో పేర్కొన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యం విస్తరిస్తోంద ని, కెనడా పౌరులను దోచుకోవడం, హత్య కేసుల్లో వీరి పాత్ర ఉందని కెనడా ఎంపీ ఫ్రాంక్ కాపుటో తన లేఖలో ఆరోపించారు. స్థానికంగా, విదేశా ల్లో అనేక హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇలా రాజకీయంగా, మతప రమైన, సైద్ధాంతిక కారణాలతో అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని.. ఇవన్నీ ఆ గ్యాంగును ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చేందుకు కారణాలుగా ఉదహరించారు. తద్వారా వీరి కార్యకలాపాలను అణచివేసేందుకు భద్రతా సంస్థలకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ముఠా కార్యకలాపాలపై అనేకమంది కెనడా రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ఫ్రాంక్ గుర్తుచేశారు. బ్రాంప్టన్ మేయర్ పాట్రిక్ బ్రౌన్ సహా నలుగురు కెనడియన్ నేతలు గతంలో ఇటువంటి విజ్ఞప్తి చేశారని చెప్పారు. బ్రిటీష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఈబే, అల్బెర్టా ప్రీమియర్ డేనియల్ స్మిత్, సర్రీ మేయర్ బ్రెండా లాకీలు కూడా బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరిన వారిలో ఉన్నారని.. బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకునేందుకు రాజకీయంగా ఏకాభిప్రాయం ఉందని కన్జర్వేటివ్ ఎంపీ ఫ్రాంక్ పేర్కొన్నారు.

# ఇజ్రాయెల్‌తో యుద్ధంలో 21వేలమంది అరెస్ట్

## - 12రోజుల యుద్ధంపై ఇరాన్ అధికారిక నివేదిక



ఇజ్రాయెల్- ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా అట్టుడికిన విషయం తెలిసిందే. క్షిపణులు, డ్రోన్ల దాడులతో ఇరుదేశాలూ దద్దరిల్లాయి. చివరకు కాల్పుల విరమణకు ముందుకు రావడంతో.. 12 రోజుల యుద్ధానికి తెరపడింది. ఆ వ్యవధిలోనే ఇరాన్ పోలీసులు తమ దేశవ్యాప్తంగా 21 వేలమందికి పైగా అనుమానితులను అరెస్టు చేసినట్టు తాజాగా వెల్లడైంది. భద్రతాపరమైన కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు పోలీసు ప్రతినిధులను ఉటంకిస్తూ అధికారిక మీడియా వెల్లడించింది. యుద్ధ సమయంలో అరెస్టులపై పోలీసులు వివరాలు అందించడం ఇదే తొలిసారి. అనుమానితుల గురించి ప్రజలే తమకు ఫిర్యాదు చేశారని పోలీసు ప్రతినిధి జనరల్ సయీద్ మొంతాజెరల్మహదీ వెల్లడించారు. 12 రోజుల యుద్ధ సమయంలో 21 వేలమందిని అరెస్టు చేయడమనేది.. భద్రత విషయంలో పౌరుల అప్రమత్తత, భాగస్వామ్యాన్ని సూచిస్తోందన్నారు. అయితే.. అనుమానితులు ఎదుర్కొంటున్న అభియోగాల గురించి మాత్రం ఆయన వివరించకపోవడం గమనార్హం. 260మందిని గూఢచర్యం ఆరోపణల కింద, మరో 172 మందిని అక్రమంగా వీడియోలు చిత్రీకరించినందుకు అరెస్టు చేసినట్టు చెప్పారు. యుద్ధ సమయంలో దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మరోవైపు.. ఇజ్రాయెల్ కోసం గూఢచర్యం చేసినట్టు అభియోగాలు ఎదుర్కొన్న ఏడుగురికి ఇరాన్ ఇటీవల మరణశిక్ష అమలు చేసింది.

జూన్ 13న ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరిట ఇరాన్‌లోని అణు కేంద్రాలు, క్షిపణి అభివృద్ధి ప్రాంతాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేపట్టింది. టెహ్రాన్ సైతం ప్రతీకార దాడులు నిర్వహించింది. ఈ వివాదంలో అమెరికా సైతం తలదూర్చింది. మూడు అణుశుద్ధి కేంద్రాలే లక్ష్యంగా అత్యంత శక్తిమంతమైన బాంబర్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఇరాన్‌లో దాదాపు 1,100 మంది, ఇజ్రాయెల్‌లో 28మంది మృతి చెందారు. టెహ్రాన్‌లోని కోటిమంది జనాభాలో పెద్ద సంఖ్యలో పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. జూన్ 24న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్రంప్ ప్రకటించడం తెలిసిందే.

# ఆసియా కప్.. జట్టు ఎంపిక కత్తి మీద సామే!

ప్రతిష్ఠాత్మక ఆసియా కప్‌నకు భారత క్రికెట్ జట్టు ఎంపిక సెలెక్టర్లకు కత్తి మీద సాము కానుంది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్‌లో జరగనున్నాయి. అఫ్గానిస్థాన్, హాంకాంగ్ పోరుతో ఈ ట్రోఫీ ప్రారంభం కానుంది. టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఈ నేపథ్యంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశముంది. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టు ఎంపిక జరగనుంది. ఇటీవలే హెర్నియా శస్త్రచికిత్స చేయించుకున్న టీమ్ ఇండియా టీ 20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్‌పై ఆ నివేదికలోనే స్పష్టత రానుంది. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో సాధన చేస్తున్నాడు.

**కేఎల్‌కు కష్టమే..**

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ఎంపిక దాదాపు ఖరారైనట్లే, ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శన చేసి, ప్రస్తుతం సైతం భీకర ఫామ్‌లో ఉన్న టీమ్ ఇండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు టీ20 జట్టులో స్థానం కల్పించాలంటే మాత్రం సెలెక్టర్లకు పెద్ద తలనొప్పే. అలాగే దూకుడుకు పెట్టింది పేరైన యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌ను ఏ స్థానంలో ఆడించాలనే విషయంలో కూడా మల్లగుల్లాలు పడాల్సిరావొచ్చు. ప్రస్తుతమున్న పోటీ నేపథ్యంలో కేఎల్ రాహుల్‌కు ఆసియా కప్ జట్టులో స్థానం దక్కకపోవచ్చు. సంజు శాంసన్ తర్వాత రెండో కీపర్ కోసం జితేశ్ శర్మ, ధ్రువ్ జురేల్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. వీరిద్దరిలో ఒక్కరిని మాత్రమే టీమ్‌లోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఎవరిని ఎంపిక చేయాలి అనే అంశం.. సెలెక్టర్లకు కత్తిమీద సామే. జితేశ్ శర్మ ఐపీఎల్ 2025 లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. మంచి ఫినిషర్‌గా కూడా రాణించాడు.




**నితీష్‌కు నో ఛాన్స్**

ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడ్డ నితీష్‌కుమార్ రెడ్డి.. ఆసియా కప్ నేపథ్యంలో టీమ్ ఇండియాకు ఎంపికయ్యే సూచనలు లేవు. శివమ్ దూబేకు జట్టులో స్థానం దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్పిన్ ఆల్‌రౌండర్ల విభాగంలో వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. పేస్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ ఎంపిక లాంఛనమే! గత ఐపీఎల్లో 25 వికెట్లు తీసుకున్న ప్రసిద్ధ కృష్ణ, రాణించిన హర్షిత్ రాణా.. వీరిద్దరిలో ఎవరో ఒకరే జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ఇద్దరు బౌలర్లలో ఒకరిని ఎంపిక చేయడం సెలెక్టర్లకు అంత సులువు కాదు.

## ఇంగ్లాండ్ సిరీస్ వరకు కోహ్లి ఆడాల్సింది..




ఇంగ్లాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లి ఆడిఉంటే ఫలితం వేరుగా ఉండేదని మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ అభిప్రాయపడ్డాడు. విరాట్ కోహ్లి లేకుండానే ఇంగ్లాండ్‌లో టీమ్ ఇండియా పర్యటించింది. ఈ అయిదు టెస్ట్‌ల సిరీస్ ను 2-2తో సమం చేసుకుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తన టెస్ట్ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించినా ఆ సిరీస్‌లో టీమ్ ఇండియా యువ ఆటగాళ్లు రాణించారు. అయినప్పటికీ ఈ దిగ్గజాలు లేని లోటు మాత్రం స్పష్టంగా కనిపించిందని పలువురు అభిమానులు అంటున్నారు. తాజాగా వెంగ్ సర్కార్ సైతం.. విరాట్ కోహ్లి కాస్త తొందరగానే టెస్ట్ క్రికెట్కు వీడ్కోలు పలికాడనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. కనీసం ఇంగ్లాండ్ టూర్ తర్వాత అయినా అతడు ఆ నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదన్నాడు. ఒక వేళ నేనే బీసీసీఐ చీఫ్ సెలెక్టర్‌ను అయి ఉంటే ఇంగ్లాండ్ టూర్ తర్వాతే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకాల్సిందిగా కోహ్లి మీద ఒత్తిడి తెచ్చి ఉండేవాణ్ని. ఎందుకంటే.. అతడి క్లాస్, అనుభవం ఆ సిరీస్‌లో జట్టుకు ఎంతో అవసరమం. ఆటగాళ్లలో అవసరమైన స్ఫూర్తి నింపి ఉత్తేజాన్నిచ్చే కోహ్లి లాంటి ఆటగాడు జట్టులో ఉంటే విజయం సాధించటం తేలిక అవుతుందని వెంగ్ సర్కార్ అన్నాడు.

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కొన్ని రోజులకు.. విరాట్ కోహ్లి తన వీడ్కోలు నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే అంతకు ముందు ఈ విషయంలో అతడు కనీసం సూచనలు కూడా ఇవ్వలేదు. అకస్మాత్తుగా తన నిర్ణయాన్ని ప్రకటించి, అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు. అంతకంటే ముందే టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లి.. ప్రస్తుతం కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

ఇప్పటి వరకు 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కోహ్లి.. 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలున్నాయి. 254 నాటౌట్.. టెస్టుల్లో అతడి అత్యధిక స్కోర్. అలాగే 125 టీ20 మ్యాచ్‌ల్లో 4,188 పరుగులు రాబట్టాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలున్నాయి. 122 నాటౌట్ అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. 302 వన్డేల్లో టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన కోహ్లి.. 14181 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 74 హాఫ్ సెంచరీలున్నాయి. 183 ఇప్పటి వరకు వన్డేల్లో అతడి అత్యధిక స్కోర్.

## వయసు అడ్డంకి కాదు



టీమిండియా దిగ్గజ క్రికెటర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే భవిష్యత్తుపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఈ విషయంలో టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందనపై కూడా అభిమానులు సామాజిక మాధ్యమాల్లో పలు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే కెరీర్ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. 2027 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా చాలా సమయం ఉందని, అంతకంటే ముందు 2026లో టీ20 వరల్డ్ కప్ ఉందని చెప్పాడు. తమ ముందున్న లక్ష్యం ప్రస్తుతం అదేనన్నాడు.

కాగా ఫామ్‌లో ఉండి, పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఏ డోకా లేదని తెలుస్తోంది. టీమ్ ఇండియా అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. తర్వాత నవంబర్ దక్షిణాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. మొత్తంగా ఈ ఆరు మ్యాచ్‌ల్లో ప్రదర్శన ఆధారంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. 'వన్డే వరల్డ్ కప్ కంటే ముందు.. టీ20 వరల్డ్ కప్ జరగనుంది.

ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి మా దృష్టంతా దీని మీదే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. మరో విషయం ఏంటంటే. సరైన ప్రదర్శనలు చేస్తున్నంత వరకు వయసు అనేది కేవలం సంఖ్య మాత్రమే' అని గౌతమ్ గంభీర్ పేర్కొన్నాడు. అయితే.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఆస్ట్రేలియా సిరీసే ఆఖరు కావొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒక వేళ ఈ ద్వయం తమ వన్డే కెరీర్‌ను 2027 వరల్డ్ కప్ వరకు పొడిగించుకోవాలనుకుంటే. వారు దేశవాళీల్లో తప్పకుండా ఆడాల్సి ఉంటుంది. విజయ్ హజారే ట్రోఫీ, ఇండియా ఏ మ్యాచులు వారికి కీలకం కానున్నాయి.

## అది మంచి నిర్ణయం

**- దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ ఆడటంపై గవాస్కర్**

త్వరలో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీలో టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం శుభపరిణామమని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు టీమ్ ఇండియా ఆటగాళ్లు దేశవాళీల్లో ఆడటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్– గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3-1 తేడాతో ఓడిపోయిన తర్వాత బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దీని కారణంగానే విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. దాదాపు దశాబ్దం తర్వాత రంజీ ట్రోఫీలో పాల్గొన్నారు. అలాగే ప్రస్తుతం టీన్‌ఇండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ దులీప్ ట్రోఫీ ఆడనున్నాడు.



దీనిపై గవాస్కర్ స్పందిస్తూ... ఇది చాలా మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా సిరీస్ లేనట్లే. ఈ నేపథ్యంలో బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దీంతో టీమ్ ఇండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీకి అందుబాటులోకి రానున్నారని పేర్కొన్నాడు.

శుభ్‌మన్ గిల్.. నార్త్ జోన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టోర్నమెంట్‌కు తాను అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లాండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమిండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీలో ఆడకపోవడం మంచి నిర్ణయమే అని సునీల్ గావస్కర్ అన్నాడు. ఇంగ్లాండ్ తో జరిగిన అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా రాణించాడు. ఏకంగా 754 పరుగులు చేసి.. ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్లలో రెండో స్థానంలో నిలిచాడు. ఈ విషయంలో సునీల్ గవాస్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. అతడు 1971లో ఒక సిరీస్‌లో 774 పరుగులు చేశాడు.

## ఆ అద్భుతమైన బంతిని సరైన స్థానంలో ఉండి వీక్షించా..

టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌పై శ్రీలంకకు చెందిన అంపైర్ కుమార ధర్మసేన ప్రశంసలు కురిపించాడు. ఈ మేరు ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టాడు. టెండూల్కర్– అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ను టీన్‌ఇండియా 2-2తో సమం చేసుకుంది. ముఖ్యంగా ఓవల్ వేదికగా జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. అతడు విజృంభించడంతో భారత్.. ఈ మ్యాచ్లో 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.

చివరి టెస్ట్ మ్యాచ్.. అయిదో రోజు ఆట ప్రారంభమయ్యే సమయానికి ఇంగ్లాండ్ విజయానికి మరో 35 పరుగులు అవసరమయ్యాయి. అప్పుడు వారి చేతిలో నాలుగు వికెట్లున్నాయి. అలాంటి పరిస్థితిలో మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ బౌలింగ్‌కు వచ్చారు. మొదట్లో ప్రసిద్ధ తేలిగ్గా కొన్ని పరుగులు ఇచ్చాడు. అయినా సిరాజ్ కట్టుదిట్టమైన బంతులేస్తూ.. వికెట్లు తీస్తూ ఇంగ్లాండ్ జట్టు మీద ఒత్తిడి తీసుకు వచ్చాడు. ఇలా ఆఖర్లో ఇంగ్లాండ్‌కు ఆరు పరుగులు అవసరమైన సమయానికి వారి చేతిలో కేవలం ఒక వికెట్ మాత్రమే ఉంది.



అప్పుడు క్రీజులో గస్ అట్కిన్సన్, క్రిస్ వోక్స్ ఉన్నారు. ఆ దశలో బౌలింగ్‌కు వచ్చిన సిరాజ్ అద్భుతమైన బంతితో అట్కిన్సన్‌ను బౌల్డ్ చేశాడు. చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో... సిరాజ్ అద్భుత ప్రదర్శనతో టీమ్ ఇండియా ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది. అలాగే సిరీస్‌ను 2–2తో సమం చేసుకుంది. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో సిరాజ్ అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి మొత్తం 9 వికెట్లు తీసుకున్నాడు.

అట్కిన్సన్ ఆఫ్ స్టంప్‌ను ఎగరగొట్టిన సిరాజ్ బంతి గురించి.. ఆ మ్యాచ్ సందర్భంగా ఫీల్డ్‌లో ఉన్న శ్రీలంకకు చెందిన అంపైర్ కుమార ధర్మసేన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టాడు. 'నేను చాలా అదృష్టవంతుణ్ని. ఆ అద్భుతమైన బంతిని నేను చక్కటి స్థానంలో ఉండి వీక్షించగలిగాను' అని దానికి క్యాప్షన్ ఇచ్చాడు.

ఈ సిరీస్‌లో మొత్తం అయిదు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్.. 23 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. సిరీస్‌లో ఏకంగా 185.3 ఓవర్లపాటు బౌలింగ్ చేశాడు. అలాగే ఈ ప్రదర్శన సాయంతో.. ఐసీసీ మెన్స్ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో 674 పాయింట్లతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకైన 15వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

# జరిగినవన్నీ మంచికే..




కన్నడ సెన్సేషనల్ మూవీ కాంతారాకు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి చేస్తోన్న సినిమా 'కాంతారా: చాప్టర్-2'. చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్‌లో బిజీగా ఉంది. 'కాంతార-2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగుకు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు.

"సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివి" అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. తర్వాత ఇటీవల రిషబ్‌శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాలయ్యాయి.

"మనమంతా దేవుడి పట్ల భయం, భక్తితో ఉంటాం. రోజూ పూజ చేస్తాం. ఏ పని చేసినా దేవుడి ఆశీస్సులు ఉండాలని మొక్కుతాం.

'కాంతారా: చాప్టర్ ప్రకటన చేసే ముందే మేమంతా పంజుర్లిని (తుళునాడులోని పురాతన దైవాలలో పంజుర్లీ ఒకటి) కలిసి దేవుడి నిర్ణయం ఎలా ఉంటుంది? అని అడిగాం. 'కొన్ని అవరోధాలు ఏర్పడతాయి. అయినా మీరు ఈ కార్యాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు' అని సమాధానం వచ్చింది. మేము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికితోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాలవల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదనిపించింది" అని అన్నారు.

## వార్ 2 సర్‌ప్రైజ్ అదేనా?



ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ వార్-2. కియారా అద్వానీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ సినిమాలో కనిపించనున్నట్టు సోషల్ మీడియాలో టాక్. క్లైమాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో తళుక్కుమంటాడట. ఇటీవల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లున్నాయని, ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ పాత్రే డియోల్ కావొచ్చని అభిమానులు వైరల్ చేస్తున్నారు. 'యానిమల్‌తో మంచి విజయాన్ని, ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ డియోల్ -వార్ 2లో ఉన్నారా? ఉంటే ఎలా కనిపిస్తారో సినిమా విడుదల తరువాతగానీ తెలీదు.

## చర్చలవద్దే ఆగిన వేతన వివాదం




తెలుగు చిత్ర పరిశ్రమలో కార్మికుల వేతన వివాదం కొనసాగుతోంది. అటు నిర్మాతలు... ఇటు సినీ కార్మికులు పట్టువిడుపులతో ఉండాలని, కార్మికుల వేతనాలకు సంబంధించి ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేసుకుని సమస్యని పరిష్కరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే సూచించారు. ఈ క్రమంలో మంగళవారం ఇరు వర్గాలు మరోసారి సమావేశం కావాల్సి ఉండగా, వివిధ కారణాలవల్ల నిర్మాతలు అందుబాటులో లేకపోవడంతో సమావేశం జరగలేదు. ఈ మేరకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లేఖ విడుదల చేసింది. వేతనాల పెంపు, పని పరిస్థితులపై చర్చించేందుకు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెడరేషన్ నాయకులు.. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు రావాలని పిలుపునిచ్చింది. కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాత మండలి ప్రతినిధులతో ఫెడరేషన్ నాయకులు చర్చించనున్నారు. కో-ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ వీర శంకర్ ఆధ్వర్యంలో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ వల్లభనేని మాట్లాడుతూ.. "వేతనాలు పెంచాలని కోరుతూ తొమ్మిదో రోజు చిత్రీకరణలు జరగకుండా ఆపాం. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ఉంటుంది. అంతిమంగా రేపు అందరికీ న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం. చిన్న నిర్మాతల గురించి, వర్కింగ్ కండీషన్స్‌పైనా రేపు మాట్లాడతాం. సమస్యలకు ఒక పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నా. సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు జరుపుతా'మని అనిల్ చెప్పుకొచ్చారు.

## గ్రామీణ ప్రేమకథ 'కన్యాకుమారి'



యాంకర్ నుంచి నటిగా మారిన ట్యాలెంటెడ్ బ్యూటీ మధుశాలిని ఈసారి మరో అవతారంలో కలిసేందుకు సిద్ధమైంది. 'కన్యాకుమారి' అనే హృద్యమైన గ్రామీణ ప్రేమకథను నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు తెస్తోంది. ర్యాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టడ కథ, దర్శకత్వం, నిర్మాణంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో గీత్ సైనీ, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా చిత్రాన్ని వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. ఈమేరకు ఓ సరికొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. "ఆర్గానిక్ ప్రేమ కథ" అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతున్న సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. శ్రీకాకుళం గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కిన సినిమా ప్రేక్షకులను ఖచ్చితంగా ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాకు రవి నిడమర్తి సంగీతం అందిస్తుండగా.. శివ గాజుల, హరిచరణ్ కె సినిమాటోగ్రఫీ సమకూర్చారు. నరేష్ అడుపా ఎడిటింగ్‌తో సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.

## ప్రీ బుకింగ్స్‌లో కూలీ రికార్డులు



రజనీకాంత్ హీరోగా దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రం 'కూలీ'. నేడు విడుదలవుతున్న సినిమాకు ప్రీ బుకింగ్స్ రికార్డులు సృష్టిస్తున్నాయి. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న చిత్రానికి అనిరుధ్ సంగీతం సమకూర్చారు. తాజాగా విడుదల చేసిన పాటలు, ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. 'కూలీ'లో భిన్నమైన పాత్ర 'సైమన్'గా కనిపించనున్న నాగార్జున, తన పాత్ర గురించి మనవళ్లకు చెప్పాలనుకోవడం లేదని చమత్కరించారు. అంత బ్యాడ్‌గా ఉంటుందట ఆయన పాత్ర. సూపర్‌స్టార్‌తో పని చేయడం హ్యాపీగా ఉందని, తమిళ డైలాగుల విషయంలో ఆయన హెల్ప్ చేశారని చెప్పుకొచ్చారు. ప్రీతి పాత్రలో కనిపించనున్న శృతహాసన్ సైతం ఆమె అనుభవాలను పంచుకున్నారు. "నా రియల్ లైఫ్‌కు భిన్నమైన పాత్ర ఇది. కానీ, ప్రీతిలోని కొన్ని అంశాలకు కనెక్టయ్యాను. నేనే కాదు.. సినిమా చూశాక చాలామంది కనెక్టవుతారు. ఆమె ఎంతో బాధ్యతగల అమ్మాయి, స్ఫూర్తినిస్తుంది" అన్నారు. ఇక 'కూలీ'లో అతిథి పాత్రలో కనిపిస్తానంటున్నారు ఆమిర్ ఖాన్. నిజానికి -లోకేశ్ నన్ను కలిసి 'కూలీ' గురించి చెప్పాడు. రజనీకాంత్ సినిమా అనగానే ఓకే చెప్పా. బహుశా నా కెరీర్‌లో మొదటిసారి స్క్రిప్ట్ వినకుండా ఓకే చెప్పిన సినిమా ఇది. రజనీ ఎంతోమందికి స్ఫూర్తి. ఇందులో నటించడానికి ఆయనపై ఉన్న ప్రేమ కూడా కారణం. ఆయన కళ్ల నాకు చాలా ఇష్టం" అన్నారు. ప్రత్యేక పాటలో మెరవనున్న పూజా హెగ్డే మాట్లాడుతూ.. "సూర్య రెట్రో'లో 'కనిమా..' పాట విడుదలయ్యే వరకూ అంత వైరలవుతుందని తెలియదు. కానీ, 'కూలీ'లో పాట చిత్రీకరణలోనే ఇది బ్లాక్‌బస్టర్ అవుతుందని ప్రేక్షకులకు నచ్చుతుందని అర్థమైంది" అంటూ మోనిక పాటు గురించి చెప్పుకొచ్చారు.

## సూర్య సినిమాలో త్రిప్తి..



తమిళ స్టార్ సూర్య -వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా రాబోతుంది. ఇప్పటికే, చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించిన యూనిట్, ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుతోంది. అయితే, తాజాగా మూవీలో మరో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రిని తీసుకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. త్రిప్తి లీడ్ హీరోయిన్ కాదని, సెకండ్ హీరోయిన్ అని టాక్. ఇంతకీ ఈ వార్తలో ఎంత వాస్తవముందో చూడాలి. కాగా ఈ సినిమాకు వెంకీ అట్లూరి 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఫిక్స్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. సినిమాలో అందాల భామ మమిత బైజు హీరోయిన్. జివి ప్రకాష్‌కుమార్ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ప్రొడ్యూస్ చేస్తోంది. ఇక సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

## లావణ్య.. సతీ లీలావతి



లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'. తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకుడు. తాజాగా సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా.. చిత్తూరు పిల్లా..' అంటూ సాగే పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.